# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 29-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:58 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## తిరుపతి జిల్లాలో ఘోర ప్రమాదం..

తిరుపతి జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారిపై పాకాల మండలం తోటపల్లి వద్ద కంటైనర్ కిందకు కారు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఐదుగురు అక్కడికక్కడే మృతిచెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాదస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.



## కేరళ ముఖ్యమంత్రి కార్యాలయానికి బాంబు బెదిరింపు

- కేరళ సీఎంఓతో పాటు సచివాలయానికి బాంబు బెదిరింపులు
- కొచ్చి ఎయిర్‌పోర్టుకు సైతం ఇదే మాదిరి బెదిరింపులు
- ఆయా ప్రదేశాలకు చేరుకుని బాంబ్ స్క్వాడ్, పోలీస్ బృందాలు గాలింపు చర్యలు
- గత రెండు వారాలుగా కేరళలోని ప్రభుత్వ ఆఫీస్‌లకు వరుస బాంబు బెదిరింపు కాల్స్

ఏప్రిల్28,(నిజం చెపుతాం) కేరళ ముఖ్యమంత్రి కార్యాలయంతో పాటు సచివాలయానికి నేడు బాంబు బెదిరింపులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. అటు, కొచ్చి ఎయిర్‌పోర్టుకు సైతం ఇదే మాదిరి బెదిరింపులు వచ్చినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. దీంతో బాంబ్ స్క్వాడ్, పోలీస్ బృందాలు ఆయా ప్రదేశాలకు చేరుకుని గాలింపు చర్యలు చేపట్టాయి. కాగా, గడిచిన రెండు వారాలుగా కేరళలోని ప్రభుత్వ కార్యాలయాలకు వరుసగా బాంబు బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. ఇలా రెండు వారాల్లో ఏకంగా 12 బాంబు బెదిరింపు కాల్స్ వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. కేరళ హైకోర్టు సహా జిల్లా కలెక్టరేట్‌లు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలకు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి.

# ఖజానా ఖాళీ చేసి నిందలు వేస్తున్నారు..

**- రాహుల్ గాంధీతో తనకు గ్యాప్ లేదని స్పష్టం చేసిన రేవంత్**

- కేసీఆర్ ప్రసంగం అక్కసుతో ఉందని, స్పష్టత లోపించిందని విమర్శ
- ఖజానా ఖాళీ చేసి నిందలు వేస్తున్నారని కేసీఆర్‌పై ఆరోపణ
- మావోయిస్టులతో చర్చలకు శాంతి కమిటీ ఏర్పాటుపై జానారెడ్డితో సీఎం భేటీ



**హైదరాబాద్,ఏప్రిల్28,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ ఎల్కతుర్తిలో నిర్వహించిన పార్టీ రజతోత్సవ సభలో ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రసంగంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ ప్రసంగం పూర్తిగా అక్కసుతో నిండి ఉందని, ఆయన మాటల్లో స్పష్టత కొరవడిందని రేవంత్ రెడ్డి విమర్శించారు.**

రాష్ట్ర ఖజానాను కేసీఆర్ పూర్తిగా ఖాళీ చేసి, ఇప్పుడు ఆ నిందను కాంగ్రెస్ ప్రభుత్వంపై మోపే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని, కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి, తనకు మధ్య దూరం పెరిగిందంటూ వస్తున్న ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. రాహుల్ గాంధీతో తనకు ఉన్న అనుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదని స్పష్టం చేశారు. అవసరాలకు అనుగుణంగా కేసీఆర్, ప్రధాని నరేంద్ర మోదీ తమ వైఖరిని మార్చుకుంటున్నారని విమర్శించారు. దేశానికి దివంగత ప్రధాని ఇందిరా గాంధీ లాంటి నాయకత్వం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డితో సమావేశమయ్యారు. ఈ భేటీ సందర్భంగా పలు కీలక అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, రాష్ట్రంలో మావోయిస్టులతో చర్చలు జరిపేందుకు వీలుగా ఒక శాంతి కమిటీని ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ అంశంపై పార్టీలో తదుపరి చర్చల బాధ్యతను జానారెడ్డి, మరో సీనియర్ నేత కె. కేశవరావు చూస్తారని చెప్పారు.



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సీఎస్ రామకృష్ణారావు

- తెలంగాణ నూతన సీఎస్ గా కె. రామకృష్ణారావు
- సచివాలయంలో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన రామకృష్ణారావు
- ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్న ప్రస్తుత సీఎస్ శాంతికుమారి

హైదరాబాద్,ఏప్రిల్28,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర తదుపరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కె. రామకృష్ణారావు సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఈ నెల 30వ తేదీన పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ప్రభుత్వం కె. రామకృష్ణారావును నూతన సీఎస్ గా నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం కె. రామకృష్ణారావు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీనియారిటీ జాబితా ప్రకారం ఆయనతో పాటు మరో ఆరుగురు అధికారులు ప్రధాన కార్యదర్శి పదవి రేసులో ఉండగా, ప్రభుత్వం అన్ని అంశాలను పరిశీలించి కె. రామకృష్ణారావును నియమించాలని నిర్ణయించింది. ఆయన 2014 సంవత్సరం నుంచి ఆర్థిక శాఖ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

# ప్రధాని మోదీతో భేటి అయిన రక్షణ మంత్రి

- ప్రధాని నివాసానికి వెళ్లి మోదీని కలుసుకున్న రాజ్ నాథ్ సింగ్
- సుమారు 40 నిమిషాల పాటు చర్చలు
- మధ్యాహ్నం పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సమావేశం!



న్యూఢిల్లీ,ఏప్రిల్28,(నిజం చెపుతాం) పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి అనంతరం భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ దాడి పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల పనేనని, ఉగ్రవాదాన్ని పాక్ పెంచిపోషిస్తోందని భారత్ ఆరోపించింది. ఉగ్రవాదులకు, తద్వారా పాక్ కు గుణపాఠం చెప్పేందుకు భారత్ సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్, ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. సోమవారం ఉదయం ప్రధాని నివాసానికి వెళ్లిన రాజ్ నాథ్.. పహల్గామ్ లో తాజా పరిస్థితిని, భద్రతా బలగాల సన్నద్ధతను వివరించినట్లు సమాచారం. దాదాపు 40 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో సైన్యం తీసుకున్న నిర్ణయాలను ఆయన మోదీకి తెలియజేశారు. అంతకుముందు, ఆదివారం నాడు చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్‌తో రాజ్‌నాథ్ భేటీ అయ్యారు. పహల్గామ్ దాడి నేపథ్యంలో భారత్ చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఆ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను ప్రధానికి రాజ్ నాథ్ సింగ్ వివరించారు. ప్రధాని మోదీతో భేటీలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కూడా పాల్గొన్నారు.

# తెలంగాణలో 40 డిగ్రీలు దాటనున్న ఉష్ణోగ్రతలు

- ఏపీలోని పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు
- ఉభయ రాష్ట్రాల్లో భిన్న వాతావరణం
- తెలంగాణలో ఎండ తీవ్రత



హైదరాబాద్,ఏప్రిల్28,(నిజం చెపుతాం) తెలంగాణలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. సోమవారం ఉదయం మెదక్ లో అత్యధికంగా 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని వాతావరణ శాఖ వెల్లడించింది. జీహెచ్ఎంసీ పరిధిలోని రాజేంద్రనగర్ లో 35 డిగ్రీల టెంపరేచర్ నమోదైందని అధికారులు తెలిపారు. మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, భద్రాచలం, రామగుండం, నిజామాబాద్, హనుమకొండ జిల్లాల్లో 36 నుంచి 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో రాగల మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ తెలిపింది. ఈ మేరకు ఆ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ ఓ ప్రకటనలో వివరాలు వెల్లడించారు. శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, ఏలూరు, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లాల్లో సోమవారం (నేడు) పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడవచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# కశ్మీర్ లో ఉగ్రవాదుల దోబూచులాట...

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ పరిసర ప్రాంతాల్లో నక్కిన ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. అయితే, ఈ ముష్కరులు పలుమార్లు భద్రతా దళాలకు చిక్కినట్లే చిక్కి త్రుటిలో తప్పించుకుంటున్నారు. వీరి కదలికలను నాలుగుసార్లు గుర్తించినప్పటికీ, దట్టమైన అడవుల మధ్య వారు చాకచక్యంగా తప్పించుకు తిరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ క్రమంలో ఒకసారి భద్రతా బలగాలకు, ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కూడా చోటుచేసుకున్నాయి.

# ఓటీటీ, సోషల్ మీడియాలో అశ్లీల కంటెంట్ నియంత్రణపై సుప్రీంకోర్టులో విచారణ

- నియంత్రణ కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ
- కేంద్ర ప్రభుత్వం, పలు ఓటీటీ, సోషల్ మీడియా సంస్థలకు నోటీసులు జారీ
- ఇలాంటి కంటెంట్‌తో మనసులు కలుషితమవుతాయని, నేరాలు పెరుగుతాయని కోర్టు ఆందోళన
- కొన్ని నిబంధనలున్నాయని, మరిన్ని తెస్తామని కేంద్రం తరఫున ఎస్జీ వెల్లడి

న్యూఢిల్లీ,ఏప్రిల్28,(నిజం చెపుతాం) ఓటీటీ వేదికలు, సామాజిక మాధ్యమాల్లో ప్రసారమవుతున్న అశ్లీల, అసభ్యకరమైన కంటెంట్‌ను నియంత్రించాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ అంశంపై స్పందన తెలియజేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వంతో పాటు పలు ఓటీటీ, సోషల్ మీడియా సంస్థలకు సోమవారం నోటీసులు జారీ చేసింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. ఓటీటీ, సోషల్ మీడియాలో లైంగికంగా అసభ్యకరమైన కంటెంట్‌ను నిషేధించేందుకు, కట్టడి చేసేందుకు మార్గదర్శకాలు రూపొందించాలని, ఇందుకోసం ఒక జాతీయ కంటెంట్ నియంత్రణ అథారిటీని ఏర్పాటు చేయాలని




ఐదుగురు పిటిషనర్లు తమ వ్యాజ్యంలో కోర్టును అభ్యర్థించారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు.

# హైదరాబాద్‌లో భూదాన్ కేసు...

- పాతబస్తీలో ఈడీ సోదాల కలకలం..
- హైదరాబాద్ పాతబస్తీ యాకుత్‌పుర, సంతోష్‌నగర్‌లో ఈడీ సోదాలు
- భూదాన్ భూముల కేసు దర్యాప్తులో భాగంగా తనిఖీలు
- సుకూర్, షర్ఫన్ సహా నలుగురి నివాసాలపై ఈడీ దాడులు

హైదరాబాద్,ఏప్రిల్28,(నిజం చెపుతాం) భూదాన్ భూముల కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ క్రమంలో హైదరాబాద్ నగరంలోని పాతబస్తీ ప్రాంతంలో ఈడీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. యాకుత్‌పురా, సంతోష్‌నగర్ పరిసర ప్రాంతాల్లోని కొన్ని నివాసాల్లో ఈ సోదాలు జరిగింది. భూదాన్ భూముల వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన ఈఐపీఎల్సంస్థ




లావాదేవీలపై ఈడీ ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఈ సంస్థ పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు కూడా భూములు విక్రయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈఐపీఎల్ సంస్థకు సుకూర్ అనే వ్యక్తి బినామీగా వ్యవహరించాడనే అనుమానంతో ఈడీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# పద్మశాలి కుల సంఘం అధ్యక్షునికి ఘన సన్మానం



**- బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్**

సంస్థాన్ నారాయణపురం,పుట్టపాక,ఏప్రిల్ 28,(నిజం చెబుతాం):సంస్థాన్ నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్,ఆధ్వర్యంలో పద్మశాలి కుల సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన గజం సత్యనారాయణ కి హార్దిక శు భాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్.కార్యక్రమంలో గంజి వెంకటేశం,కుకుడాల నరసింహ,శీను,ఏలె దామోదర్,దోర్నాల నర్సింగ్,గంజి కిషోర్,గజం శ్రీకాంత్,పూల మహేష్,అవ్వారి అనిల్,పానుగంటి క్రాంతి,సాంబయ్య,తదితరులు,పాల్గొన్నారు.

# బాల నర్సయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి 5000/- రూపాయలు ఆర్థిక సాయం



**- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి**

మోటకొండూరు: ఏప్రిల్ 28(నిజం చెపుతాంమోటకొండూరు మండల పరిధిలోని దిలవార్పూర్ గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త తాటికాయల బాల నర్సయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఇట్టి విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి సోమవారం రోజు బాల నర్సయ్య భౌతిక గాయనికి పూలమాల వేసి నివాళులు అర్పించి తదనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొప్పరి మరయ్య,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నెమ్మని సుబ్రహ్మణ్యం, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు క్యాసాగాళ్ల చందు,మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలను ఆంజనేయులు,మల్కాయ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటికాయల బాలు తదితరులు పాల్గొన్నారు.

# సంఘమిత్ర సంస్థ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేత



ఆలేరు ఏప్రిల్ 28 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని పటేల్ గూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు వేసవి కాలంలో అదనపు యాక్టివిటీలు నేర్చుకోవడానికి డ్రాయింగ్ బుక్స్ మరియు రీడింగ్ బుక్స్ ను అందజేయడం జరిగింది.అలాగే ఆ యొక్క విద్యార్థులకు ఉచిత ట్యూషన్ లను కూడా కొనసాగిస్తామని అన్నారు.అనంతరం విద్యార్థులు,ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు సంఘమిత్ర స్వచ్ఛంద సంస్థ చైర్మన్ బోట్ల సంపత్ ను మరియు సంఘమిత్ర ఆర్గనైజ్ సెక్రెటరీ కంతుల శంకర్ లను ఘనంగా సన్మానించడం జరిగింది.అనంతరం సంస్థ చైర్మన్ బోట్ల సంపత్ మాట్లాడుతూ పాఠశాలలో నవోదయ కోచింగ్,నవోదయ బుక్స్ పంపిణీ చేస్తామని,విద్యార్థులకు ఏ అవసరాలు ఉన్న సాధ్యమైన వరకు నెరవేరుస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కొమ్మాలు నాయక్

గూడూరు ప్రతినిధి ఏప్రిల్ 28 నిజం చెబుతాం గూడూర్ గ్రామ పంచాయతి పరిధిలోని చంద్రుగూడెం వాసి మహ్మద్.సైదాభీ అనారోగ్యం తో చనిపోగా వారి ఇంటికి వెళ్ళి పార్థివ దేహానికి నివాళి అర్పించి దహన సంస్కారానికి ఆర్థిక సాయం అందజేసిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి.జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్. గూడూరు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్.మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాసమల్ల రాములు. టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లెపు నాగరాజు. పేరాల సురేందర్. గోనె శోభన్. అంకుష్. షాజహాన్. కాంతా చారి. మండల కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై పోరాడేది ఎర్రజెండానే

**- గత బిఆర్ఎస్ ప్రభుత్వం,నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించాయి**

**- పాలకుల హామీలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి**

**- సిపిఎం మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 28(నిజం చెపుతాం)నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేసేది ప్రజలను పోరాటాలలో పాల్గొనేలా చైతన్యం చేసేది ఒక్క ఎర్రజెండా తప్ప ఇతర పార్టీలు కాదని సిపిఎం మాజీ ఎమ్మెల్సీ,మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు.సోమవారం భువనగిరి సుందరయ్య భవనం నుండి వందలాది మందితో ప్రారంభమైన ప్రజా సమస్యల పాదయాత్ర జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ,బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన జరిగిన మహాధర్నా కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ...గతంలో పరిపాలించిన బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రజలకు అనేక హామీలు ఇచ్చి ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయక ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన పరిస్థితి అందరు గమనించారు.అదేవిధంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ..రాష్ట్ర ప్రభుత్వాలకు రావాల్సిన వాటాలను నిర్లక్ష్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ స్థాయి పేద ప్రజలకు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ సంస్థలకు ధారాధత్వం చేయడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారని,దేశ రక్షణ రంగాన్ని కూడా ప్రైవేట్ పరం చేయాలనే కుట్ర బిజెపి చేస్తుందని, పహల్గామ్‌లో జరిగిన దాడి కేంద్ర ప్రభుత్వ రక్షణ విభాగానికి సంబంధించిన నిర్లక్ష్యం తప్ప మరొకటి కాదని వారు అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర గడుస్తున్న ఇచ్చిన హామీలను మర్చిపోయి పరిపాలనను కొనసాగిస్తున్నారు, తప్ప ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒకటి రెండు తప్ప మిగతా అమలు చేయడంలో విఫలమయ్యారని వారు అన్నారు. గ్రామాలలో అనేకమంది అర్హులు ఇందిరమ్మ ఇళ్లకు,రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకున్న ఇప్పటివరకు మంజూరు చేసి ఇచ్చిన పాపాన పోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అదే విధంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ...యాదాద్రి భువనగిరి జిల్లా రైతాంగానికి సాగునీరు అందించే చిన్న నీటి ప్రాజెక్టులకు బస్వాపూర్ రిజర్వాయర్,పిల్లాయిపల్లి,ధర్మారెడ్డిపల్లి,బునాదిగాని,గంధమల్ల, శివన్నగూడెం,రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి పూర్తి చేయడం ద్వారా సాగునీరు అందుతుందని. ప్రజలకు మెరుగైన వైద్యం జిల్లాలో కరువైందని జిల్లా కేంద్రం ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేక అందుబాటులో ఉన్న ఎయిమ్స్ పూర్తిస్థాయి వైద్యం అందక గాంధీ ఉస్మానియా లాంటి ఆసుపత్రులకు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకుంటున్న పరిస్థితి జిల్లాలో ఉందని, అదేవిధంగా వరి పంటలు ఎండిపోయి అనేక మంది రైతులు నష్టాల బారిన పడ్డారని వారికి నష్టాన్ని అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు నిర్ణయించిన వారికి కాకుండా గ్రామ సభల ద్వారా అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,కల్లూరి మల్లేశం,దాసరి పాండు,బూరుగు కృష్ణారెడ్డి,జెల్లెల పెంటయ్య,గుంటోజు శ్రీనివాసాచారి,జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి,మాయ కృష్ణ,సిర్పంగి స్వామి,బొడ్డుపల్లి వెంకటేశం,ఎండి.పాషా, బొల్లు యాదగిరి,గంగదేవి సైదులు,మద్దెల రాజయ్య,గడ్డం వెంకటేష్,ఎంఎ ఇక్బాల్,వనం ఉపేందర్,కోట రామచంద్రారెడ్డి,రాగీరు కిష్టయ్య,బల్గురి అంజయ్య,గోశిక కరుణాకర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి,దొంతగాని పెద్దలు,ధోనురి నర్సిరెడ్డి,మంగ నరసింహులు,కళ్ళెం సుదర్శన్ రెడ్డి,మండల కార్యదర్శులు దూపటి వెంకటేష్,పల్లెర్ల అంజయ్య,గాడి శ్రీనివాస్,పోతరాజు జహంగీర్,ర్యకాల శ్రీశైలం,కొల్లూరి ఆంజనేయులు,మునుకుంట్ల లెనిన్,దుబ్బాక జగన్,ప్రజాసంఘాల నాయకులు ఈర్లపల్లి ముత్యాలు,పల్లె మధుకృష్ణ,వడ్డేబోయిన వెంకటేష్,కవిడే సురేష్, వనం రాజు,లావుడియా రాజు,గంటెపాక శివ తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





వలిగొండ ఏప్రిల్ 28 (నిజం చెపుతాం)మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న 1993-94 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు 31 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భముగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. అప్పట్లో చదువు చెప్పిన ఉపాధ్యాయులను విద్యార్థులు పూలమాలలతో సన్మానం చేసి మెమొంటోలు అందజేశారు. ఉపాధ్యాయులు ఆనాటి తరగతి గదిలో జరిగినటువంటి జ్ఞాపకాలను విద్యార్థిని విద్యార్థులతో పంచుకోవడం జరిగింది. అలాగే ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు తమ పిల్లలపట్ల మరిన్ని సూచనలు అందించారు. విద్యార్థులు కూడా చిన్ననాటి స్మృతులను అధ్యాపకులతో పంచుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆనాటి విద్యార్థిని విద్యార్థులు చూపించిన ప్రేమ అనురాగాలు ఈనాటి విద్యార్థులలో కరువైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆనాటి రోజుల్లో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల వెంట పరిగెత్తేవారని నేటి కాలంలో విద్యార్థుల వెంట ఉపాధ్యాయులు పరిగెడుతున్నారని గుర్తు చేశారు. అనంతరం ఆటపాటలతో కార్యక్రమంలో ఆనందకరంగా అట్టహాసంగా విద్యార్థిని విద్యార్థులు తమ యొక్క అనుభవాలను పంచుకుంటూ 31 సంవత్సరాల తర్వాత కలుసుకునందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అయోధ్య రామయ్య, సోమయ్య, కృష్ణారెడ్డి, ధర్మయ్య, మల్లయ్య, యాదయ్య, విద్యార్థులు అరూర్ కిషన్, బచ్చు నర్సింహా, కొత్త నర్సింహా, పొగులకొండ హరికృష్ణ, కాడిగళ్ల రమేష్, అంబటి నర్సింహా, చిలుముల శ్రీనివాస్ రెడ్డి, ఎస్ శేషు, ధర్మాచారి, చెక్క శ్రీను, అంబటి గోపాల్, బాతరాజు బలరాం, కొవ్వాకుల నర్సింహా, బోడ మార్కండేయ, బత్తుల గంగరాములు, అరిచెర్లపలి నర్సింహా చారి, టి మల్లేశం, మోగిలిచెర్ల శ్రీను, నూతనగంటి రవీందర్, గడ్డం భాస్కర్, ఫైళ్ల రమేష్, జక్కుల లింగయ్య, బీసు శ్రీను, జె శ్రీధర్, అంబటి యాదగిరి, ఫైళ్ల సత్యనారాయణ, కృష్ణ, కేశిరెడ్డి అమిత, జహేదా బేగం, రాధ, బొద్రబోయిన సుజాత, కప్పల మంగమ్మ, గూడెల్లి నీరజ, శారద, రాణి, కోయిగూరి మహాలక్ష్మి, చిలుముల జ్యోతి, డి మంగమ్మ, మంజుల, జక్కుల అలివేల తదితరులు పాల్గొన్నారు.

# చందుపట్ల,వీరవెల్లి, ముస్త్యాలపల్లి గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

**- భువనగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 28(నిజం చెపుతాం)భువనగిరి మండల పరిధిలోని చందుపట్ల,వీరవెల్లి, ముస్త్యాలపల్లి గ్రామాల్లో ఏఐసీసీ,పీసీసీ,డిసిసి పిలుపు మేరకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ప్రోగ్రాం కోఆర్డినేటర్ బొజ్జ సంధ్యా రెడ్డి ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం భువనగిరి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...స్వాతంత్ర సమరయోధులు కలలుగన్న భారత దేశం కోసం వారు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని,రాజ్యాంగం పరిరక్షణకు,మహాత్మా గాంధీ చూపిన అహింస, శాంతి,సత్యము మార్గంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగ మార్గంలో అందుకు సాగాలని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చే కుట్ర బిజెపి ప్రభుత్వం చేస్తుందని ఎట్టి పరిస్థితిలో వారిని గద్దె దింపి రాజ్యాంగ విలువలను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్,మండల పార్టీ ఉపాధ్యక్షులు చుక్క స్వామి,మండల ప్రధాన కార్యదర్శి కోట మహేందర్,ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు, మండల సీనియర్ నాయకులు బింగి భిక్షపతి,తంగళ్లపల్లి శ్రీనివాస చారి,యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు కంచి మహేష్,గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల వెంకటేష్,రేగు శ్రీశైలం,వడ్డే మహేందర్,చిన్నం వెంకటేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు పసునాది ఎలేందర్,జమ్ముల కుమార్,చిదరకంటి నవీన్,తోటకూర పరమేష్,చాట్ల నవీన్,శేఖర్ రెడ్డి,నల్ల భాను తదితరులు పాల్గొన్నారు.

# అడ్డంకులు కల్పించిన సభ విజయవంతం..

### - .సట్టు తిరుమలేష్ రజతోత్సవ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు



రాజపేట,ఏప్రిల్28(నిజంచెపుతాం)కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన, రాజపేట మండలం నుండి బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు,కార్యకర్తలు, ప్రజలు బీఆర్ఎస్ రజతోత్సవ సభను రజతోత్సవ సభను విజయవంతం చేసినందుకు వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, బీఆర్ఎస్ రాజాపేట మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ అన్నారు.రజతోత్సవ సభ విజయవంతమైన సందర్భంగా సోమవారం రాజపేట లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. ఎలుకతుర్తి లో నిర్వహించిన రజతోత్సవ సభకు వచ్చిన జన ప్రభంజనాన్ని చూసి కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ అధికారం చేపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మచిలీపట్నం పోర్టు పనులను పరిశీలించిన రాష్ట్ర మంత్రులు






### - ఫిషింగ్ హార్బర్ ను చూసిన మంత్రులు
### - ప్రధానమంత్రి సభను విజయవంతం చేయాలి

మచిలీపట్నం,ఏప్రిల్ 28,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.మచిలీపట్నం పోర్టు అభివృద్ధి పనులను,గిలకల దిండి ఫిషింగ్ హార్బర్ లో జరుగుతున్న పనులను సోమవారం రాష్ట్ర మంత్రులు వంగల పూడి అనిత,బి.సి.జనార్ధన్ రెడ్డి,వాసం శెట్టి సుభాష్, కొల్లురవీంద్ర లు పరిశీలించారు.ఈ సందర్భంగా జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి అధికారులు మంత్రులకు వివరించారు.ఇప్పటికే 30 శాతం పనులు పూర్తయ్యాయని,2026 మార్చి నాటికి పూర్తి స్థాయిలో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.అందుకోసం తీసుకుంటున్న చర్యలు గురించి అధికారులు మంత్రులకు తెలియ జేశారు.ఈ సందర్భంగా మంత్రులు అధికారులకు పలు సూచనలు చేశారు.ఎట్టి పరిస్థితుల్లో పోర్టు పనులు అనుకున్న సమయానికే పూర్తి చెయ్యాలని ఆదేశించారు.పనుల్లో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు.బందరు ప్రజల చిరకాల కోరిక పోర్టు అని,కూటమి ప్రభుత్వం లోనే పూర్తి చేసి ఇచ్చిన మాట నిలబెట్టు కుంటామని అన్నారు.గత ప్రభుత్వం హయాములో పోర్టు పనులు నిర్లక్ష్యం జరిగాయని విమర్శించారు.తమ ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా ముందడుగు వేస్తోందని చెప్పారు.అనంతరం మే 2వ తేదీన జరిగే ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనపై కలెక్టర్ కార్యాలంలో అధికారులతో హెూమ్ మంత్రి వంగల పూడి అనిత,మంత్రులు బిసి.జనార్ధన్ రెడ్డి, కొల్లురవీంద్ర,వాసం శెట్టి సుభాష్ లు చర్చించారు.అమరావతి రాజధానిగా దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలోకి వెళుతుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం సైతం రాజధాని అభివృద్ధికి కృషి చేస్తోందని ఇది శుభ సూచికమని చెప్పారు.ప్రధాని సభను విజయవంతం చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ప్రజలను పెద్దయెత్తున తరలి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్టీసి చైర్మన్ కొనకళ్ళ నారాయణ,జిల్లా కలెక్టర్ బాలాజీ,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూ సమస్యలు పరిష్కరించే విధంగా భూ భారతి చట్టం ఉంధి

### - సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ మండలం ఓబిసి చైర్మన్ గణం అంజయ్య



సంస్థాన్ నారాయణపురం,కొత్తగూడెం,ఏప్రిల్ 28,(నిజం చెపుతాం):రైతుల భూ సమస్యలు పరిష్కరించే విధంగా భూభారతి చట్టం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిందని సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ మండలం ఓబిసి చైర్మన్ గణం అంజయ్య అన్నారు.తెలంగాణ సయుదా పోరాటం నుండి భూమి కోసం ఎన్నో ఉద్యమాలు చేసినారు అయినా నేటికీ భూ సమస్యలు తీరాలేదని అన్నారు.ధరణి చట్టం లో అనుభవదారుకాలం తీసివేయడం తో గతం లో అమ్ముకున్న రైతు పేరు పై తిరిగి భూమి రావడం తో వారు ఇతరులకు అమ్ముకొని గ్రామాలలో పట్టణాలలో భూ సమస్యలు సృష్టించిరాని అన్నారు.భూ భారతి చట్టం లో తిరిగి అనుభవదారు కాలాన్ని ప్రవేశ పెట్టడం శుభపరిమాణము అని అన్నారు.గతం లో ధరణి లో ఒక సర్వే నుంబర్ లోని కొంత భూమిలో సమస్యలు ఉంటే ఆ సర్వే నెంబర్ లోని పూర్తి విస్తీర్ణాన్ని బ్లాక్ చేయడం జరిగిందని దీంతో సామాన్య రైతులు తమ అవసరాలకు భూమి ని అమ్ముకోకుండా ఉండడం తో తీవ్ర ఇబ్బందులు ఎదురుకోవలసి వస్తుందని అన్నారు.ఇలాంటి సమస్యలు ఈ భూ భారతి చట్టం లో పునరావృతం కాకుండా ఉంది అని నారాయణపురం మండలం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ గణం అంజయ్య అన్నారు.

# రెండు కోట్లతో 15 డయాలసిస్ మిషన్లు ఏర్పాటుకు సిద్ధం...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు), ఏప్రిల్ 28: –కాకినాడలో రెండు కోట్ల రూపాయల ఖర్చుతో 15 డయాలసిస్ మిషన్లు ఏర్పాటు చేయడానికి లయన్స్ ఫౌండేషన్ సిద్ధంగా ఉందని లయన్స్ క్లబ్ మూడవ లైన్స్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు ఎండార్సి వి విజయకుమార్ రాజు తెలిపారు. సోమవారం స్థానిక సూర్యకళా మందిరంలో లయన్స్ క్లబ్ చైర్మన్ దేగల రమేష్ అధ్యక్షతన కాకినాడ డైమండ్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 39 లయన్స్ క్లబ్ నుంచి 550 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ రాజు మాట్లాడుతూ లయన్స్ సభ్యులు శాశ్వత పథకాలకు ప్రాధాన్యత ఇవ్వాలని దానికి అనుగుణంగా ప్రణాళికలకు రూపొందించాలని కోరారు. లయన్స్ జిల్లా గవర్నర్ బాదం బాలకృష్ణ మాట్లాడుతూ 60 ఏళ్ల వేడుకల స్ఫూర్తితో లయన్ సిద్ధాంతాలు, మరిన్ని ప్రజా ప్రయోజకరమైన శాశ్వత పథకాలను చేపడతామని చెప్పారు ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ ఈశ్వర్ కుమార్, గ్రంధి బాబ్జి, వి కోటేశ్వరరావు, చిట్నీడి శ్రీనివాస్, ఎం మంగతాయారు, ఎంఈఆర్ మోహన్ కుమార్, నేరేళ్ల మురళి, డి రామసుబ్రహ్మణ్యం, పీవీ సుబ్బారావు, దంగేటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# పక్షులకు నీటి తొట్లను ఏర్పాటు చేసిన జనని సంస్థ

ఆలేరు ఏప్రిల్ 28 (నిజం చెపుతాం) ఆలేరు నియోజకవర్గ కేంద్రమైన ప్రభుత్వ హాస్పటల్ ఏరియాలో జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆలేరు ఆధ్వర్యంలో వాటర్ ఫర్ బర్డ్స్ అనే కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆలేరు ప్రభుత్వ ఆస్పటల్ సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఈ ఎండాకాలంలో మనుషుల దాహం తీర్చడానికి చలివేంద్రాలు ఉన్నాయి,కానీ చిన్న ప్రాణులైన పక్షుల దాహార్తిని తీర్చే వారు లేక అవి విలవిల్లాడుతున్నాయని వాటి దప్పిక ఆకలి తీర్చడానికి జనని స్వచ్ఛంద సేవా సంస్థ ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.ఈ ఎండాకాలంలో పక్షుల కోసం గుప్పెడు గింజలు గ్లాస్ వాటర్ నినాదంతో జనని స్వచ్ఛంద సంస్థ వారు వినూత్నమైన కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు.ప్రజలందరూ కూడా వారి బాల్కనీలో పక్షులకు వాటర్ ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రకృతిని కాపాడుకుందాం పక్షులను రక్షించుకుందామని తెలిపారు.అలాగే సంస్థ ఫౌండర్ కం చైర్మన్ మైదం భాస్కర్ మాట్లాడుతూ ఈ ఎండాకాలంలో పక్షులకు ఆహారం గింజలను నీరును అందించడానికి వాటికి అనుగుణంగా 30 డబ్బాలను తయారు చేశామని అన్నారు.ఆలేరు పట్టణ పరిసరాలలో ప్రభుత్వ హాస్పటల్ నందు,బస్ స్టేషన్ నందు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు,ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏరియాలో,అలాగే రైల్వే స్టేషన్ ఏరియాలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పేరపు ఆనంద్,కుంతవత్ కమలాకర్,జూకంటి సిద్ధులు,జూకంటి కృష్ణ,జూకంటి సంపత్,మహిళా కన్వీనర్ మైదం బాను,కోశాధికారి ఆలేటి శ్రీకాంత్, పడకంటి చందు,బల్ల హరీష్,మైదం రాజేష్,ఉల్లోజు సురేష్, కుండె గణేష్ తదితరులు పాల్గొన్నారు.




# క్రీడా పరికరాలకై సానా సతీష్ ఫౌండేషన్ కి వినతి

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 28 :- బోట్ క్లబ్ ఉద్యానవనంలో బాల బాలికలకు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహిస్తున్నందున పిల్లల ఆహ్లాదం కోసం క్రీడా పరికరాలను సమకూర్చాలని కోరుతూ సానా సతీష్ ఫౌండేషన్ నిర్వాహకులకు వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ వినతి పత్రాన్ని అందజేశారు. స్థానిక సానా సతీష్ ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ ఇంచార్జి తలాటం హరీష్ కు అడబాల వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోటు క్లబ్ ఉ ద్యానవన గ్రంథాలయం వద్ద బాల బాలికలకు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించనున్నామని అన్నారు. పిల్లల ఆనందం కోసం క్యారం బోర్డ్ ,చదరంగం తదితర క్రీడా పరికరాలను అందుబాటులో ఉంచాలనే భావంతో సానా సతీష్ ఫౌండేషన్ కు వినతి పత్రాన్ని అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మేక లక్ష్మణరావు, చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలి

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 28 :- గర్భిణీలు క్రమం తప్పకుండా నిత్యం పోషకాహారం తీసుకోవాలని ప్రముఖ స్త్రీ, ప్రసవ వైద్య నిపుణురాలు డాక్టర్ ఎస్ కే సాబెరా పేర్కొన్నారు. బోట్ క్లబ్ ఉ ద్యానవనం లో న్యూరో స్టార్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ఉ ద్దేశించి ఆమె మాట్లాడారు. గర్భిణీలకు కొన్ని విటమిన్లు, మినరల్స్ అధికంగా అవసరమవుతాయని అందుకు గాను తాజా పండ్లు ,ఆకుకూరలు, పాల ఉత్పత్తులను తీసుకోవాలని అన్నారు .ప్రతి మహిళ జీవితంలో మెనూపాజ్ దశ వస్తుందని ఈ సమయంలో హార్మోన్ల ప్రభావంతో బరువు పెరగడం సహజమన్నారు. ప్రతి మహిళకు 45 మధ్యస్థ వయసులో మెనోపాజ్ వచ్చి పలు అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని అన్నారు. ఈ దశలో పొట్ట, నడుం భాగాలలో కొవ్వు అధికంగా చేరి బరువు పెరుగుతారని అన్నారు. జన్యుపరమైన కారణాల వలన కూడా ఈ వయసులో కొందరికి మోకాళ్ళ నొప్పులు వచ్చే అవకాశం ఉందన్నారు. దీని నివారణకు గాను వయసు తారతమ్యత లేకుండా వాకింగ్ చేయాలని అన్నారు. సమతుల్యహారాన్ని పరిమితంగా తీసుకోవాలని సాబెరా తెలిపారు. వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ , కార్యదర్శి దాసరి శ్రీధర్, యనమల రామం, రవిశంకర్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# పిజిఆర్ఎస్‌కు 439 ప్రజా ఫిర్యాదులు






కాకినాడ, ఏప్రిల్ 28 (నిజం ప్రతినిధి)ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులను నాణ్యతతో , అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా సకాలంలో పరిష్కరించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం(పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, జిల్లా పరిషత్ సీఈఓ వివి లక్ష్మణరావు , హౌసింగ్ పీడీ ఎన్ వీ వీ. సత్యనారాయణబీ కేఎస్ఈజెడ్ ఎస్డీసీ కెవీ.రామలక్ష్మి, సి పి ఓ త్రినాద్ ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులు అర్జీలు ఇవ్వడానికి ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావలసిన అవసరం లేదని, అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవఎశీయఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.అర్జీ దార్లు వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు.

అర్జీదారుల అర్జీలు పరిష్కరించేటప్పుడు జిల్లా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి మాత్రమే అండార్స్మెంట్ వెయ్యాలని ఆయన సూచించారు. సక్రమంగా పరిష్కరించని వాటిని రెండు స్థాయిలలో ఆడిట్ జరిపి మరల రీ ఓపెన్ చేస్తారని అలా ఎక్కువ దరఖాస్తులు రీ ఓపెన్ చేసిన శాఖ అధికారులకు మెమోలు జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు.

ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలిగింపు, మత్స్యకార భరోసా , డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం 439 అర్జీలు అందాయి.

కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# దగ్ధమైన బ్యాటరీ బైక్.. స్పందించిన ట్రాఫిక్ పోలీస్ %డ% ఫైర్ డిపార్ట్మెంట్....

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఏప్రిల్ 28:కాకినాడ, వైస్సార్ ఫ్లైఓవర్ వంతెనపై "బ్యాటరీ బైక్ లో ఆకస్మికంగా మంటలు చెలరేగి దగ్ధమైంది. సమాచారం అందిన వెంటనే, ట్రాఫిక్ పోలీసు అధికారులు, సిబ్బంది మరియు 2 టౌన్ ఎల్ అండ్ ఓ పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి, అగ్నిమాపక విభాగము మంటలు ఆర్పిన తరువాత ఆవాహనమును తొలగించి, ఫ్లైఓవర్ పై ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు.అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ ఎన్. రమేష్,సిబ్బందిని, ఫైర్ శాఖ సిబ్బందిని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ అభినందించారు.



# సమాజహితం కోసం జర్నలిస్టుల కృషి అభినందనీయం

**- ఏపీయూడబ్ల్యూజే అనుబంధ ప్రెస్‌క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో**
**- పారిశుధ్య కార్మికులకు లస్సీ, మజ్జిగ పంపిణీ**
**- రానున్న రోజుల్లో సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామన్న జర్నలిస్టు సంఘ నాయకులు**



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఏప్రియల్: 28చిలకలూరిపేట:పేద ప్రజలకు సేవలు చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని, వృత్తిపరంగా ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటూ జర్నలిస్టులు సేవా కార్యక్రమాలుచేపట్టడంఅభినందనీయమని మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు చెప్పారు. ఏపీయూడబ్ల్యూజే అనుబంధ ప్రెస్‌క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు మజ్జిగ, లస్సీ ని ఒకటో డివిజన్‌లో కమిషనర్ చేతుల అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమిషనర్ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల సమస్యల్ని వెలికి తీసే బాధ్యత నిర్వహించడమే కాకుండా, సమాజ సంక్షేమం కోసం కూడా ముందడుగు వేస్తుండటం అభినందనీయ మన్నారు. పారిశుధ్య కార్మికులు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని, వేసవిలో వారి సేవలు గుర్తించి జర్నలిస్టు సంఘం స్పందించిందని వెల్లడించారు. భవిష్యత్తులోనూ జర్నలిస్టులు సేవా కార్యక్రమాల్లో ముందంజలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అడపా అశోక్, కార్యదర్శి షేక్ దరియావలి మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు, ఎలక్ట్రానిక మీడియా రాష్ట్ర అధ్యక్షుడు యేచూరి శివ ఇచ్చిన పిలుపు మేరకు వేసవి లో లస్సీ, మజ్జిగ పంపిణీకార్యక్రమాలుకొనసాగిస్తున్నామని తెలిపారు. గతంలోనూ ఇదే తరహా కార్యక్రమాలను నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. సమాజానికి మంచి జరగాలనే ఉద్దేశంతోనే జర్నలిస్టులుఎల్లప్పుడుపనిచేస్తుంటారని, ఇందులో భాగంగానే తాము ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమతో కలిసి నడుస్తున్న క్లబ్ సభ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో తమ సేవా కార్యక్రమాలను విస్తృతం చేయనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు కొచ్చర్ల చందు, జాయింట్ సెక్రెటరీ సుందర్ బాబు,తోట మల్లికార్జునరావు ,కొండెపాటి రమేష్, పెనుమల మనోహర్, కొనికి సాంబశివరావు, అమ్మనబ్రోలు శివనారాయణ, రావిపాటి రాజా, శానిటరీ ఇనస్పెక్టర్ రమణ రావు,శానిటేషన్ మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక...

**- కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాదవ్, ఐపీస్.**
**- పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలి.**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 28 :–అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యతతో కూడిన శాశ్వత పరిష్కారం చూపాలని కాకినాడ జిల్లా ఎస్పీ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈరోజు పి జి ఆర్ ఎస్ కార్యక్రమమునకు 88 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీ కి స్వయంగా తెలియచేసుకున్నారు.ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారసమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# జిజిహేచ్ సూపరింటేండెట్ గా డాక్టర్ విఠల్ కు పూర్తి అదనపు బాధ్యతలు...

**- రోగులకు మౌలిక సౌకర్యాలు కల్పన పై ప్రత్యేక దృష్టి : సూపరింటేండెంట్ డాక్టర్ విఠల్...**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 28 :–ఉభయ గోదావరి జిల్లాలకు ఆరోగ్య ప్రదాయినిగా విస్తృత వైద్య సేవలందిస్తున్న కాకినాడ ప్రభుత్వ సర్వజన సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ గా డాక్టర్ ఎమ్.పి. ఆర్. విఠల్ కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ (డిఎమ్ఈ) నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇప్పటి వరకు సూపరింటేండెంట్ గా పనిచేస్తున్న డాక్టర్ లావణ్య కుమారి అనారోగ్యం కారణంగా శెలవులో ఉన్న నేపథ్యంలో డిప్యూటీ సూపరింటేండెంట్ గా ఉన్న డాక్టర్ విఠల్ ఇన్ చార్జ్ బాధ్యత స్వీకరించి ఆసుపత్రి పర్యవేక్షణ చేపడుతూ వచ్చారు.అయితే డాక్టర్ విఠల్ ఆసుపత్రి నిర్వహణ, వైద్యులు, సిబ్బంది సమన్వయంతో ముందుకెళ్తున్న తరుణంలో డాక్టర్ విఠల్ సమర్ధత, సామర్థ్యం గుర్తించి ఆయనకు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. దీనిపై పలువురు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, నగర ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం రోజువారి పరిశీలన, తనిఖీల్లో భాగంగా సుపరీంటేండెట్ డాక్టర్ విఠల్ సర్జకల్ వార్డులు, మెడికల్ వార్డులను సందర్శించి అక్కడ రోగుల ఎదుర్కొంటున్న సమస్యలు, అందుతున్న వైద్య సేవలపై నేరుగా రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో రోగులనుండి వచ్చిన విన్నపాలు అక్కడికక్కడే పరిష్కారం చేసే దిశగా చర్యలు చేపట్టారు. ముఖ్యంగా వార్డుల్లో పారిశుధ్య నిర్వహణకు సంబంధించి ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం వార్డుల్లో ఉన్న మరుగుదొడ్లను సైతం పరిశీలించి వాటర్ పైపుల లీకేజిలను గుర్తించిన ఆయన తక్షణమే వాటిని తొలగించి కొత్త పైపులు వేయాలని ఆదేశించారు. వేసవి ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్న తరుణంలో అన్ని వార్డుల్లోను ఫ్యాన్లు సక్రమంగా పనిచేయాలని ఫ్యాన్లు లేకుండా రోగులు ఇబ్బందులు పడకూడదని ఆయన సిబ్బందిని ఆదేశించారు. అలాగే గత కొన్ని రోజులుగా అత్యవసర విభాగంలో మరమ్మతులకు గురై నిరూపయోగంగా ఉన్న ఎక్స్ రే యూనిట్, ఈ.వో.టి సి– ఏ ఆర్ ఎం మిషన్లను ఉపయోగంలోకి తెచ్చి రోగులకు అందుబాటులో ఉంచాలన్నారు. సూపరింటేండెంట్ డాక్టర్ విఠల్ వెంట సి.ఎస్.ఆర్.ఎమ్ వో డాక్టర్ ఎన్. రాజకుమారి, ఆయా విభాగాల వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

# తెలుగు సాహితీ సంబరాల గోడపత్రిక ఆవిష్కరణ

**- జిల్లా విద్యాశాఖ అధికారి, డాక్టర్ రవీందర్ రెడ్డి,**
**- జిల్లా పౌర సంబంధాల అధికారి, పసునూరి రాజేంద్రప్రసాద్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్28, (నిజం న్యూస్).ఐ ఎస్ ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహితీ సాంస్కృతిక సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో వచ్చే నెల 10, 11 తేదీలలో ఏలూరులో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న శ్రీశ్రీ కళావేదిక సాహితీ పట్టాభిషేక మహోత్సవాలు ప్రపంచ తెలుగు సాహితీ సంబరాల గోడపత్రికను సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ. రవీందర్ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, మహబూబాబాద్ జిల్లా శ్రీ శ్రీ కళావేదిక గుర్రపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**- ప్రజావాణికి 53 దరఖాస్తులు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



ఏటూరునాగారం(ములుగు)ఏప్రిల్28 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:పెండింగ్ లో ఉన్న ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 53 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అట్టి అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను అయన ఆదేశించారుఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 53 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 20, గృహ నిర్మాణ శాఖకు 07, పెన్షన్ 01, ఉపాధి కల్పనకు 06, ఇతర శాఖలకు సంబంధించినవి 19 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, వివిధ శాఖలజిల్లాఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్28, (నిజం న్యూస్)ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా నెల్లికుదురు మండలం నరసింహుల గూడెం గ్రామానికి చెందిన ప్రజలు గ్రామంలో ఎ.ఎన్.ఎం. గా వైద్య సేవలు అందించిన కె. జ్యోతిని డిప్యుటేషన్ పై వేరే గ్రామానికి పంపివ్వడం జరిగిందని, అట్టి ఎ.ఎన్.ఎం.ను తమ గ్రామంలోనే కొనసాగేలా చూడాలనికోరారు.మహబూబాబాద్ వినియోగదారుల సంక్షేమ మండలి అధ్యక్షులు రేషన్ షాపుల ద్వారా తెల్ల కార్డు కలిగిన లబ్ది దారులకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయబడుతున్న సన్నబియ్యం సరైన తూకంతో అందించాలని కోరారు.మహబూబాబాద్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన దాసరి విజయ తన పేరు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల జాబితాలో ఉన్నదని అట్టి జాబితా నుండి తన పేరును తొలగించుటకు కొంతమంది వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని తనకు న్యాయం చేయాలని అదే విధంగా తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయగలరని కోరారు.ఈ సందర్భంగా రెవెన్యూ( 37 ),మునిసిపల్ అడ్మినిస్ట్రేటివ్( 6),డి.ఆర్.డి.ఓ( 6 ),హౌసింగ్ డిపార్ట్మెంట్( 8 ) ఈ విధంగా వివిధ శాఖలకు సంబందించి ఈ రోజు ప్రజావాణి లో వచ్చిన (78) దరఖాస్తులను పరిష్కారం కొరకు అధికారులను ఆదేశించారు.ఈ ప్రజావాణి లో మహబూబాబాద్ ఆర్డీఓ కృష్ణవేణి, సి.పి.ఓ సుబ్బారావు, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, బి.సి, ఎస్.సి డెవలప్మెంట్ అధికారులు నరసింహా స్వామి, శ్రీనివాసరావు, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, జి.ఎం.ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ, ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు దేశారాం, ఎంప్లాయ్ మెంట్ అధికారి రజిత, హౌసింగ్ అధికారి రాజయ్యఎల్.డి.ఎం సత్యనారాయణ మూర్తి, పెన్షన్ విభాగం అధికారి శంకర్, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ పవన్ కుమార్, వివిధ మండలాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు కృత్రిమ మేధ (ఏఐ) శిక్షణను ఆకస్మిక

**- గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు గుగులోత్ దేశి రామ్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్28. (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లాలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాటశాల పరిధి లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు విద్యారంగంలో కృత్రిమ మేధ (ఏఐ) శిక్షణ పై గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు దేశీరాం ఆకస్మిక తనిఖీ చేశారు.మహబూబాబాద్ జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో గల గిరిజన ఆశ్రమ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న 360 మంది ఉపాధ్యాయులకు 109 సి ఆర్ టి లకు విద్యారంగంలో కృత్రిమ మేధ (ఏఐ) పాత్ర పై జూమ్/వెబెక్స్ ఆన్లైన్ నిర్వహించారు.ఈ సందర్భంగా సోమవారం గణిత శాస్త్రం ఉపాధ్యాయులు జి. భద్రు శిక్షణను గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు గుగులోత్ దేశి రామ్ గణిత శాస్రం ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం ప్రతి ఒక్క ఉపాధ్యాయులు కృత్రిమ మేధ (ఏఐ) శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు.

# ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికైన కుమ్మరి రాజు



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 28: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలు ఖమ్మం నగరంలో తేదీ 25 నుంచి 27 వరకు నిర్వహించిన మహాసభలు విజయవంతం కావడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 5వ మహాసభల సందర్భంగా నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభల్లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికైన భూపాలపల్లి జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజు రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నిక కావడం జరిగింది. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ఎప్పటికప్పుడు ఎస్ఎఫ్ఐ ముందుంటుందని వారు తెలిపారు 1970 లో కేరళ రాష్ట్రంలోని త్రివేంద్ర అనే ప్రాంతంలో ఏర్పడ్డ ఎస్ఎఫ్ఐ నాటి నుంచి నేటి వరకు అనేకమైనటువంటి కార్యక్రమాలు చేస్తూ అటు విద్యార్థుల్లోనూ ఇటు సమాజంలోనూ సమాజ స్థాపనకు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తుందని వారు ఈ సందర్భంగా అన్నారు. ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఐదవ మహాసభలు ఈ నెలలో 25 నుంచి 27 వరకు బ్రహ్మాండంగా విజయవంతం అయ్యాయని తెలిపారు. అలాగే మహాసభల అనంతరం నూతన రాష్ట్ర కమిటీని కూడా ఎన్నుకున్నారని ఈ సందర్భంగా తెలిపారు. మూడు రోజులపాటు ఖమ్మం నగరంలో జరిగినటువంటి మహాసభల్లో భవిష్యత్తు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని తీర్మానాలు కూడా చేశారని, దాంతోపాటు భవిష్యత్ కార్యాచరణ కూడా రూపొందించుకున్నారని చెప్పారు. ఏది ఏమైనా ఎన్ని ఆటంకాలు వచ్చినా విద్యారంగ సమస్యలు పరిష్కరించడానికి ఎస్ఎఫ్ఐ ముందుంటుందని తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా నూతన రాష్ట్ర కమిటీని 61 మందితో ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజు ని రాష్ట్ర కమిటీ సభ్యునీగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏదైతే రాష్ట్ర కమిటీ నా పైన నమ్మకం ఉంచి రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నిక చేసినందుకు ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీకి విప్లవ వందనాలు తెలియజేస్తూ భవిష్యత్తులో విద్యారంగ సమస్యల పైన అను నిత్యం పోరాటాలు కొనసాగిస్తానని సమ సమాజ స్థాపనకు ఏర్పాటు చేయడానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# గురుకుల మహిళ గిరిజన డిగ్రీలో ప్రవేశాల కోసం మే5 లోపు దరఖాస్తు చేసుకోవాలి

**- ప్రిన్సిపల్ శ్రీవాణి**

ఏటూరునాగారం 28 ఏప్రిల్ నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో ములుగు జిల్లా ఏటునాగారం లో ఉన్న మహిళా గురుకుల గిరిజన డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కోసం మే 5 లోపు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ . డి. శ్రీవాణితెలిపారు.ఇంటర్మీడియట్ పూర్తి చేసిన గిరిజన గిరిజనేతర విద్యార్థులు కళాశాలలో అందుబాటులో ఉన్న బీఎస్సీ బి జెడ్ సి ,ఎంపీసీఎస్ ఎంపీసీ బీఏ(హెచ్ ఇ పి),బీకాం (జనరల్ ) బీ కాం (సి ఎ )ఎం బి జెడ్ సి గ్రూపులలో ప్రథమ సంవత్సరం ప్రవేశాల కొరకు దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు .కళాశాలలో విద్యార్థులకు ఎన్సిసి ఎన్ఎస్ఎస్ స్పోర్ట్స్ అవకాశాలతో పాటు విద్యా కోర్సులు ఉన్నత విద్యాభ్యాసం కోసం ఉచిత శిక్షణ ఇస్తున్నామని ఫోన్ నెంబర్లను 8332864686,9441884065 సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# చారిత్రాత్మకం,సులభతరం పారదర్శకమైనది, నూతన భూభారతి చట్టం 2025

**- సామాన్యులకు బడుగు, బలహీన వర్గాల రైతులు, ప్రజలందరికీ అందరికీ న్యాయమైన సత్వర సేవలు**

**- భూ సమస్యను క్షేత్రస్థాయిలోనే పరిష్కార మార్గం చూపే భూభారతి చట్టం**

**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28, (నిజం న్యూస్)చారిత్రాత్మకం,సులభతర0 పారదర్శకంమైనది, నూతన భూభారతి చట్టం 2025, సామాన్యులకు బడుగు, బలహీన వర్గాల రైతులు, ప్రజలందరికీ న్యాయమైన సత్వర సేవలు,భూ సమస్యను క్షేత్రస్థాయిలోనే పరిష్కార మార్గం చూపే భూభారతి చట్టం అన్నారు. జిల్లా కలెక్టర్.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన రెవెన్యూ సదస్సు సోమవారం పెద్ద వంగర, తొర్రూరు మండలాల రైతు వేదికలలో, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కే.వీర బ్రహ్మచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, ఆర్డీఓ గణేష్, పిపిటి, చదివి రైతులకు, ప్రజలకు, హాజరైన వారందరికీ భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం- 2025,పై అవహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,చారిత్రాత్మకమైన సులభతరమైన సామాన్య రైతులు, ప్రజలు బడుగు బలహీన వర్గాల భూ సమస్యల పరిష్కారానికి సరికొత్త నూతన భూ భారతీ చట్టంఎంతోఉపయోగపడుతుందని అన్నారు.గతంలో ధరణి వలన రెవెన్యూ అధికారులు సమస్యలనుపరిష్కరించలేకపోయారని, సామాన్య ప్రజలు సివిల్ కోర్టు తదితర మార్గాల ద్వారా న్యాయం పొందలేక అంతవరకు వెళ్ళే స్థితిలో ఉండేవారుకాదనితద్వారా సమస్యలు అలాగే మిగిలిపోయేవి అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన భూభారతి ఆర్.ఓ.ఆర్ చట్టం- 2025 ద్వారా ప్రతి భూ సమస్యకు పరిష్కార మార్గాలు సెక్షన్ల వారిగా ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా ఏదైనా సమస్య వచ్చినప్పుడు దరఖాస్తులు స్వీకరించి ఇరు వర్గాల వారికి నోటీసులు జారీ చేసి క్షేత్రస్థాయిలోనే విచారణ చేసి సమస్యను పరిష్కరించడం కోసం తహసిల్దార్, రెవిన్యూ డివిజనల్ అధికారి, కలెక్టర్ స్థాయిలలో నిర్ణీత సమయంలో రైతుల న్యాయం జరిగేలా చట్టం రూపొందించారని, ప్రస్తుతం అన్ని స్థాయిలలో రైతులకు అప్పీల్ (దరఖాస్తులు ) చేసుకునే అవకాశం ఈ నూతన చట్టంలో ఉందని అన్నారు. అందుకోసం ప్రభుత్వం క్షేత్రస్థాయిలో గ్రామ పరిపాలన అధికారులను, సర్వేయర్లను నియమించడం కోసం చర్యలు తీసుకుంటుందన్నారు. తద్వారా క్షేత్రస్థాయిలోనే సమస్యలను పరిష్కరించుకోవడం కోసం పకడ్బందీ ప్రణాళికా ప్రకారం ముందుకు సాగుతున్నామని రైతులు, ప్రజలు, అన్ని వర్గాల వారు ఈ నూతన రెవెన్యూ చట్టం పై అవగాహన పెంచుకొని వారి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి మాట్లాడుతూ గత ధరణి కాలంలో న్యాయమైన చిన్న చిన్న వారసత్వ, హద్దుల పంచాయితీలు, పేరు మార్పు, చేర్పులు తదితర భూ సమస్యలను పరిష్కరించే అధికారము రెవెన్యూ అధికారులకు లేకుండా ఉండేదని, గ్రామస్థాయిలో ఎవరు రెవెన్యూ రికార్డులు నిర్వహణ సిబ్బంది లేకపోవడం సమస్యలు అనేకం అలాగే మిగిలిపోయాయి అని



గుర్తుకు చేశారు. ప్రస్తుత రెవెన్యూ చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలుకలుగుతుందన్నారు.గ్రామస్థాయిలో గ్రామ పాలన అధికారి, సర్వేయర్లు నియమించడం ద్వారా గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉంటుందని, సరిహద్దులు, భూ వివరాలు, మ్యాపు వివరాలు తదితర రికార్డులు అందుబాటులో ఉంటాయని అన్నారుదరఖాస్తు చేసుకున్న రైతు యొక్క సమయం పరిష్కార సమయాలను నూతన చట్టంలో సెక్షన్ల వారీగా పూర్తిగా వివరించడం జరిగిందని అన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భూభారతి చట్టం ద్వారా అందరికీ వేగవంతమైన న్యాయమైన సేవలు అందుతాయన్నారు.గత ధరణి, ప్రస్తుత భూభారతి చట్టం వ్యత్యాసాలపై రైతులకు సవివరంగా ఆయన వివరించారు,ఈ రెవెన్యూ సదస్సులో ఏడి ఎస్ఎల్ఆర్ ఏ.నరసింహ మూర్తి,స్థానిక తహసిల్దార్లు మహేందర్, శ్రీనివాస్ ఎంపిడిఓలు వేణుమాధవ్, పూర్ణచందర్ రెడ్డి, ఎడిఏ విజయ్ చంద్ర, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూభారతి




మహబూబాబాద్ టౌన్ రిపోర్టర్, ఏప్రిల్ 28,( నిజం న్యూస్).దంతాలపల్లి పట్టణ కేంద్రంలో సాయి బాలాజీ గార్డెన్ లో మంగళవారం ఉదయం 11:30 గంటల సమయంలో భూభారతి అవగాహన సదస్సు - ముఖ్యఅతిథిగా రెవెన్యూ శాఖ మాత్యులు గౌరవ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు రాక ..డోర్నకల్ నియోజకవర్గంలో ఉన్న అన్ని మండల ముఖ్య నాయకులు గ్రామ నాయకులు,రైతు సోదరులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరు కావాలి ఏళ్ల తరబడి ధరణి చట్టంతో భూ సమస్యలతో సతమతమవుతున్న రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో భూభారతి కొత్త చట్టాన్ని తీసుకొచ్చి ఉపశమనం కలిగిస్తోంది. జూన్ రెండు నుంచి అమలు కానున్న ఈ చట్టానికి సంబంధించి రైతుల సమస్యలు భూ సమస్యల పరిష్కారం, లావణ్య పట్టాల పరిష్కారం, సాదా బైనమాల పరిష్కారం, ఆర్ ఓ ఆర్ చట్టానికి సంబంధించి పూర్తి అవగాహన సదస్సును దంతాలపల్లి పట్టణ కేంద్రంలో తేదీ 29.04.2025 మంగళవారం కలదు. ఈ కార్యక్రమంలో రైతులకు ఉన్న పూర్తి సమస్యలను వారికి ఉన్న అనుమానాలను అధికారుల ద్వారా కొత్త చట్టం గురించి నివృత్తి చేసి సమస్యలు పరిష్కరించబడును. కావున దంతాలపల్లి మండలంలోని యావత్ రైతాంగం సాయి బాలాజీ గార్డెన్ లో ఉదయం 11:30 గంటల సమయంలో సకాలంలో హాజరు కాగలరు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై ప్రియతమ నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, యావత్ రైతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.

# ఇందిరమ్మ ఇండ్లకు వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలి

**- అర్హుల జాబితా ప్రదర్శనకు సిద్ధం చేయాలి.**

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్28 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు నియమితులైన మండల స్థాయి వెరిఫికేషన్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారుఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెరిఫికేషన్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి మండలంలో నలుగురు అధికారులను వెరిఫికేషన్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు ఇప్పటివరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులతోపాటు ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు పరిశీలించారని, ఇప్పుడు మండల స్థాయిలో వెరిఫికేషన్ ఆఫీసర్లు పరిశీలిస్తారని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు సమర్పించిన వివరాలు రాష్ట్రస్థాయిలో పరిశీలనలో ఉన్నాయన్నారు. మూడు కేటగిరీల లిస్టులను ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు అర్హుల జాబితాను పరిశీలిస్తారని అన్నారు. వారి వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ పథకానికి రేషన్ కార్డు తప్పనిసరి కాదు అని, దీనిపై ప్రభుత్వ మార్గదర్శకాలు ఇంకా రాలేదన్నారు. లబ్ధిదారులు బీపీఎల్ అయి ఉంటే చాలునని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో వెరిఫికేషన్ అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు వెరిఫికేషన్ లిస్టు లో ఉన్న వాటి వివరాలను నమోదు చేయాలన్నారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే రిమార్క్స్ కాలమ్ లో నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు ఏవైన సందేహాలు ఉన్నట్లయితే ఎంపీడీవో, హౌసింగ్ పీడీల ద్వారా అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. వెరిఫికేషన్ కోసం క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు చుట్టుపక్కల వారిని కూడా అర్హులా కాదా అనేది విచారించాలని, వివరాలు అన్నీ కూడా సరిగా నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ లో ఎలాంటి తప్పులు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను అధికారులు ప్రభుత్వ మార్గ నిర్దేశాల ప్రకారం నిబద్ధతతో చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అర్హులైన అత్యంత నిరుపేదలు, అసలు ఇల్లు లేని వారిని ఎంపిక చేయాలన్నారు.ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అన్నారు. వచ్చిన దరఖాస్తులను మూడు కీటగిరిలు (లిస్టు లు)గా విభజించడం జరిగిందన్నారు. ఇందులో ఎల్-1 కేటగిరిలో ఇంటి స్థలం ఉన్న వారిని, ఎల్-2 కేటగిరిలో ఇంటి స్థలం, ఇల్లు లేని వారు, ఎల్-3 కేటగిరిలో అర్హతలు లేని వారి గా విభజించినట్లు పేర్కొన్నారు. దరఖాస్తుదారుల అర్హతలు పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు పథకానికి తుది జాబితాను ఎంపిక ప్రక్రియను పూర్తి



చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన అనంతరం అర్హుల జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అత్యంత నిరుపేదలను మొదటి దశలో ఎంపిక చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి లబ్ధిదారు ఎంపిక ప్రక్రియలో భాగంగా వెరిఫికేషన్ ను సంబంధిత అధికారులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పి డి సూర్య నారాయణ, ఏ పి డి వెంకట నారాయణ, ఎంపీడీవోలు, ఎంపి ఓ లు, గ్రామ పంచాయితి ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఈ డి ఎం దేవేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చెయ్యాలని ఓ ప్రభుత్వ ఉద్యోగి తల్లి ఆవేదన అధికారులకు విన్నపం

**- న్యాయం చేయాలని వృద్ధురాలి ఆందోళన**

తొర్రూరు ఏప్రిల్ 28(నిజం చెప్పుతాం) కుమారుడు యోగక్షేమాలు చూడకుండా భూమి అమ్ముకొని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, తనకు న్యాయం చేయాలని వృద్ధురాలు యెల్ది సుశీల ఆవేదన వ్యక్తం చేశారు.కుమారుడు యోగక్షేమాలు చూడకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడంటూ సోమవారం డివిజన్ కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట వృద్ధురాలు ఆందోళన చేపట్టారు. అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. వివరాల్లోకి వెళితే..... మరిపెడ మండలం రాంపురం గ్రామానికి చెందిన యెల్ది రంగయ్య, సుశీల దంపతులకు ఇద్దరు కుమారులు, కుమార్తె సంతానం. ముగ్గురి వివాహాలయ్యాయి. తమ కష్టంతో రెక్కలు ముక్కలు చేసుకుని కాపాడిన 18 ఎకరాల భూమిని ఇద్దరు కుమారులకు సమానంగా పంచారు. ఏడేళ్ల క్రితం సుశీల భర్త రంగయ్య మృతి చెందాడు. తన వాటా కు వచ్చిన భూమితో పాటు మరో రెండున్నర ఎకరాలు ప్రభుత్వ ఉద్యోగి అయిన చిన్న కుమారుడు రమేష్ అక్రమంగా పట్టా చేయించుకున్నాడు. ఇదేమని ప్రశ్నించినతల్లిని, సోదరుడు వెంకన్నను బెదిరించాడు. అప్పటినుండి




తల్లి యోగక్షేమాలు చూసుకోవడం మానేశాడు. కాగా ఇటీవల సదరు రెండున్నర ఎకరాలను ఓ వ్యక్తికి విక్రయించాడు. దీనిపై తల్లి కలెక్టర్ ను, సీ సీ ఎల్ ఏ ను ఆశ్రయించింది. తల్లికి అన్నం పెట్టకుండా .... యోగక్షేమాలు చూడకుండా చిన్న కుమారుడు ఇబ్బందులు పెడుతున్నాడు. ఈ క్రమంలో వృద్ధురాలు స్థానిక ఆర్డిఓ ను కలిసి తాను అక్రమంగా పట్టా చేయించుకున్న భూమిని రద్దు చేయాలని కోరింది.న్యాయం జరిగేలా చూస్తానని ఆర్డిఓ వృద్ధురాలికి హామీనిచ్చాడువృద్ధురాలు సుశీల మాట్లాడుతూ....చిన్న కుమారుడు అక్రమంగా పట్టా చేసుకున్న భూమిని రద్దు చేయాలని, తన ఆరోగ్యం, యోగక్షేమాల దృష్ట్యా అక్రమంగా పట్టా చేయించుకున్న భూమి తన పేరిట ఎక్కించాలని కోరారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రమాద సూచిక బోర్డుల ఏర్పాటు

**-డిఎస్పీ తిరుపతి.**

బయ్యారం:ఏప్రిల్. 28.(నిజం చెపుతాం)బయ్యారం మండలంలోని ఇల్లందు - మహబూబాబాద్ ప్రధాన రహదారులపై నామాలపాడు, ధర్మాపురం పరిసర ప్రాంతాలలో మూలమలుపుల వద్ద అనేక ప్రమాదాలు జరిగి కొంత మంది మృత్యువాత పడ్డారని దీనిపై అవగాహన కోసం రహదారుల మూలమలుపుల వెంట, తదితర పరిసర ప్రాంతాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో




బయ్యారం ఎస్సై కే.తిరుపతి సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ డి.ఎస్.పి తిరుపతిరావు, గార్ల,బయ్యారం సిఐ రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ మూల మలుపుల వద్ద వాహనదారులు ఆజాగ్రత్తగా వెళ్లకుండా జాగ్రత్తగా వెళ్లి తమ గమ్యస్థానాలను చేరుకోవాలనే ఉద్దేశంతో సూచిక బోర్డులను వాహనదారులు గమనించే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాష,సతీష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో మిషన్ భగీరథ వాటర్ రాక జనం ఇక్కట్లు...





**-గత రక్షిత మంచినీటి వ్యవస్థలో.. బావులు ఉన్నా నిరుపయోగం..?**

బయ్యారం:ఏప్రిల్.28.(నిజం చెపుతాం)బయ్యారం మండల కేంద్రంలో మండు వేసవిలో భూగర్భ జలాలు అడుగంటి,మిషన్ భగీరథ మంచినీరు రాక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.కొంత మంది మంచినీటి కోసం మినరల్ వాటర్ ప్లాంట్ల వరకు వెళ్లి మంచినీటిని కొనుగోలు చేస్తూ కాలం వెళ్ళదిస్తున్నారు. మరి కొంతమంది పేదలు జాఫర బాధలోని బోరింగ్ పంపు వద్ద మంచి నీటిని తీసుకువస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. మరి కొంతమందికి వారి స్వగృహాలలో మంచినీటి బావులు లేక మిషన్ భగీరథ నీటిపైనే ఆధారపడి ఉండటంతో నీటి కొరత తీవ్రంగా ఉండడంతో బయ్యారం గ్రామ పంచాయతీ కార్యదర్శి ట్రాక్టర్ ట్యాంకర్లతో బావులు లేని వారికి నీటి సప్లై చేస్తూ ఉన్నారు.పంచాయతీ పరిధిలో గతంలో రక్షిత మంచినీటి బావులు జాఫర్ బాద్ సమీపంలో లక్షల రూపాయలు వెచ్చించి విద్యుత్ మోటారు,పైపు లైన్ నిర్మాణాలు చేపట్టి ప్రతి వీధికి పైప్ లైన్ ఉన్న నీటి సప్లై మాత్రం కరువైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ మంచినీరు సాంకేతిక లోపం ఉన్న సమయంలో గతంలో ఉన్న రక్షిత మంచినీటి భావుల నుండి నీటిని విడుదల చేస్తే స్థానికులకు నీటి కొరత ఉండేది కాదు కదా అని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్ భగీరథ పైప్ లైన్ సాంకేతిక లోపం ను సరిచేసి మంచి నీటిని విడుదల చేయాలని స్థానికులు కోరుతున్నారు.దీనిపై మిషన్ భగీరథ అధికారి ఏఈని వివరణ కోరగా గత పది రోజుల నుండి మిషన్ భగీరథ పైప్ లైన్ సాంకేతిక లోపం ను ఇల్లందు ఏరియాలో గుర్తించినట్టు రెండు మూడు రోజుల్లో పునరుద్ధ పునరుద్ధరణ పరులు చేపట్టి యుధావిధిగా మంచినీటిని విడుదల చేస్తామని తెలిపారు.

# కవులు సామాజిక చైతన్యపు రచనలు చేయాలి

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 28 (నిజం చెపుతాం)సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తికి చెందిన ప్రముఖ పద్య కవి ఆకుల శివరాజలింగం రచించిన కొన్ని పుస్తకాలు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ చదివి పరవశించి ఆనందంతో కవి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... సాహిత్యం సమాజ హితాన్ని కోరుతుంది కాబట్టి కవులు సమాజాన్ని చైతన్య పరిచే రచనలు చేయాలని కోరారు. ఆకుల శివరాజలింగం దాదాపు మూడున్నరు దశాబ్దాలపాటు హిందీ భాషోపాధ్యాయులుగా పనిచేశారని తన విశ్రాంత సమయంలో అటు విద్యార్థులకు ఉపయోగపడే రచనలే గాక తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియలలో చక్కటి రచనలు చేశారని కొనియాడారు. సంగీతంలోను మంచి ప్రవేశమున్న ఆయన పలు భజన కీర్తనలు,హరికథలు రాసి తెలంగాణ వాగ్గేయకారుడుగా



బెంగుళూరు తెలుగు సంఘం వారిచే అవార్డ్ ను అందుకున్నారని తెలిపారు. ఆకుల శివరాజలింగంను స్ఫూర్తిగా తీసుకొని వర్తమాన కవులు రచనలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ,నరేష్, ఉమామహేశ్వర భజన మండలి సభ్యులు, టి, వెంకట్ రాములు, వై, నగేష్ యాదవ్, నరేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి,వనిత క్లబ్ తరపున గిఫ్టు పంపిణీ

**- పోలీసు స్టేషన్ కార్యాలయంలోసిబ్బందికి అందజేశారు.**

**- వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల, 28(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల వాసవి, వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో స్థానికపోలీస్ స్టేషన్ సిబ్బందికి గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి సహకారంతో చలువ కళ్ళజోళ్లను, స్థానిక శ్రీ సాయి స్టీల్ అండ్ జనరల్ స్టోర్స్ యజమాని ఐత శంభు లింగం సహకారంతో వాటర్ బాటిల్స్ ను అందజేశారు, ఎస్ ఐ రవీందర్ తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బందికి పంపిణీ చేశారు, ఈ సందర్భంగా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో విధి నిర్వహణలో పోలీస్ సిబ్బంది ఎండ తీవ్రతతో, దాహంతో ఇబ్బందులు ఎదుర్కొంటారని వీటి నుండి కొంత మేరకు ఉపశమనం పొందడానికి కళ్ళజోళ్ళు వాటర్ బాటిల్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ పిఆర్ఓ గరిణె అరుణకుమారి, ఐఇసి అధికారులు పవిత్రం శ్రీనివాస్, రేణిగుంట్ల శ్రీనివాస్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఉప్పల విద్యాసాగర్,



జిల్లా ఆరోగ్య శిబిరాల ఇంచార్జ్ రాచకొండ శ్రీనివాసరావు, జిల్లా సాంప్రదాయాల ఇంచార్జ్ వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావు, రీజియన్ చైర్మన్ వెచ్చ సతీష్, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనరసింహారావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు ఐత కృష్ణ సుమంత్, వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణెజ్యోతి, మాజీ అధ్యక్షుడు ఊటుకూరు నటరాజ్, గంధం అశోక్, పోలీస్ సిబ్బంది లక్ష్మయ్య, వీరాంజనేయులు, మండవ వెంకన్న, జ్యోతి, స్పందన తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 28 (నిజం చెపుతాం) సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనప కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 80 ఫిర్యాదులు వచ్చాయి. అనంతరం రెడ్ క్రాస్ ద్వారా రూపొందించిన యాంటీ డ్రగ్స్ అవగాహన గోడ పత్రికను



అదనపు కలెక్టర్, వైద్య అధికారులతో కలిసి విడుదల చేశారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 6,7,9, వార్డులో జై భీమ్,జై.బాబు పాదయాత్ర కార్యక్రమం

**- మండల%ఢ% పట్టణకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల, 28(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో 6 7 9 వార్డులలో జై బాబు జై భీమ్ ప్రోగ్రాం నేరేడుచర్ల కాంగ్రెస్ మండల%ఢ%పట్టణ అధ్యక్షులుకొణతం వెంకట్ రెడ్డి, నూకల సందీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, రాచకొండ అజయ్, మాజీ కౌన్సిలర్ నాగయ్యమాజీ సర్పంచ్, చింతమల్ల సైదులు, జంగిల్ వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇసాక్,మార్కెట్ డైరక్టర్ మచ్చ శీను, వీరబాబు, ఎండి కలీం ,చింతలచెరువు సైదులు, రూపావత్ మంగ్య నాయక్, కొప్పుల శ్రీను, బొల్లెద్దు నాగరాజు, హరిబాబు, జాను, వెంకటయ్య, కొదమగుండ్ల పాపయ్య,




శ్రీను , సతీష్ తదితరులు పాల్గొన్నారు

# వాసవి వనితక్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్ర ఏర్పాటు చేయడం జరిగింది

హుజూర్ నగర్ ఏప్రిల్ 28 నిజం చెపుతాం న్యూస్ మన హుజూర్నగర్ లో కొత్త బస్టాండ్ నందు చలివేంద్రం ఏర్పాటు చేయడం మైనది వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని కోదాడ డిపో మేనేజర్ బి శ్రీనివాసరావు కొబ్బరికాయ కొట్టి చలివేంద్రం ఓపెన్ చేసినారు బస్టాండ్ కంట్రోలర్ సుధాకర్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సమావేశంలో కొత్త బస్టాండ్ కి రోజు కనీసం 150 బస్సులు వస్తున్నాయి కానీ సౌకర్యాలు కల్పించడం లేదు ఇక్కడ ఉ ఒడటానికి కూడా సెక్యూరిటీ లేదు ప్రయాణికులకు సేవలు అందించటం వాసవి క్లబ్ %ఢ% వాసవి వనిత క్లబ్ లెజెండ్ చేస్తున్నారు బస్టాండ్లో కనీసం సౌకర్యాలు కల్పన కల్పించాలని పాలకులను మరియు ఆర్టీసీ యాజమాన్యం వారిని కోరుచున్నాము కనీసం ఈ బస్టాండ్ నుంచి రోజుకి ఒక పదివేల మంది ప్రయాణికులు ప్రయాణం అన్నారు పాత బస్టాండ్ లో కూడా మంచినీరు లేకపోవడం గమనారు బస్టాండ్ నందు సౌకర్యాలు కల్పించగలరని డిఎం గారికి వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ లెజెండ్ వారు తెలియజేయడమైనది వాసవి క్లబ్ ను నందు




రెండో చలివేంద్రం కొత్త బస్టాండ్ ఓపెన్ చేశాను ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ కరాలపాటి పాపారావు ప్రధాన కార్యదర్శి వీరవెల్లి వెంకటేశ్వర్లు కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు వాసవి వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీ రాణి మరియు %ఓఎ% ఉప్పల రామ్ నరేష్ దోర్నాల దయాకర్ బూరుగు శ్రీనివాస్ పెండేల నాని మా శెట్టి చిరంజీవి స్వామి గోపి గుడిపాటి ప్రవీణ్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# రైస్ మిల్లర్లతో సమావేశమైన వ్యవసాయ మార్కెట్ చైర్మన్



నిజం చెపుతాం న్యూస్ నేలకొండపల్లి, ఏప్రిల్ 28 ( తోళ్ల గురునాథం పాలేరు నియోజకవర్గం ప్రతినిధి) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ లోని రైతు వేదిక లో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు మిల్లర్ల తో ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం సోమవారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ లో మిల్లర్ల తో ఏర్పాటుచేసిన సమావేశంలో రైతులు యొక్క స్థితిగతులను సుదీర్ఘ ఆలోచన చేసి వాతావరణం ప్రతికూల పరిస్థితుల్లో రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని, వారు పండించిన ధాన్యం ఈ అకాల వర్షాల వల్ల తడిసి ముద్దయి, రైతులు ఆరు కాలాలు కష్టపడి పండించిన పంట చేతులకు వచ్చే చేరేవరకు ఈ పరిస్థితుల్లో నమ్మకం లేకుండా పోయిందని, కనుక రైతులు యొక్క కష్టసుఖాలను దృష్టిలో పెట్టుకొని వారు ఇబ్బంది గురికాకుండా మిల్లర్ల తో సమావేశమై రైతుల తరపున మాట్లాడి రైతుల ధాన్యం కొనుగోలు చేసేందుకు మిల్లర్లను ఒప్పించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, వ్యవసాయ అధికారులు, రైస్ మిల్లర్స్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సీఐ జి చలమంద రాజు

హుజూర్ నగర్ ఏప్రిల్ 28 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీ షీటర్లకు కౌన్సింగ్ ఇచ్చిన హుజూర్ నగర్ సీఐ జి.చరమంద రాజు ప్రజా పోలీస్ భరోసా లో భాంగంగాగ్రామ పోలీస్ అధికారుల ద్వారా వివిద పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్స్ లను పిలిపించి, రాబోయే గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ, జిల్లా పరిషత్ ఎన్నికలలో ఎలాంటి నేరాలు చేయకుండా మంచి ప్రవర్తనతో మెలగాలని, గ్రామములలో, పట్టణాలలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించరాదని ఈ సంధర్భంగా సీఐ చలమంద రాజు వారికి కౌన్సింగ్ ఇచ్చినారు. ఇట్టి కార్యక్రమంలో హుజూర్ నగర్ ఎస్సై జి.ముత్తయ్య,పాలకవీడు ఎస్సై. ఎస్సై లక్ష్మినారాయణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# తుంగతుర్తి లో ఆర్యవైశ్యులు కొవ్వొత్తుల ర్యాలీ

తుంగతుర్తి ఏప్రిల్ 28 నిజం చెపుతాం కాశ్మీరులోని పహల్గాం దాడిలో మృతి చెందిన కుటుంబాలకు సంతాపం తెలుపుతూ మండలంలోని ఆర్యవైశ్యులు ఆదివారం సాయంత్రం కొవ్వొత్తులు వెలిగించి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య నాయకులు మాట్లాడుతూ పర్యాటక ప్రాంతాన్ని చూడడానికి వచ్చిన దేశీయ విదేశీయ పర్యాటకులను పాకిస్తాన్ ముష్కరులు అమానుషంగా కాల్చి చంపడం పిరికిపందుల చర్యని అన్నారు. పాకిస్తాన్ ...డౌన్ డౌన్, ముష్కరణ అంతం చేస్తాం అనే నినాదాలతో భారత ప్రభుత్వం భారత ఆర్మీ తగిన బుద్ధి చెబుతున్న దీనికి ప్రజలంతా మద్దతుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వరిగంట శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న కోశాధికారి



మా శెట్టి వెంకన్న, బండారు దయాకర్, తల్లాడ కేదారి, బుద్ధ వీరన్న ,బండారు నాగన్న, ఓరుగంటి సుభాష్, తల్లాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# టీబీ రోగులకు పోషకాహార కిట్ల పంపిణీ

హుజూర్ నగర్ ఏప్రిల్ 28 నిజం చెపుతాం న్యూస్ టీబీ వ్యాధిగ్రస్తుల్లో పోషక ఆహార లోపాన్ని నివారించేందుకు న్యూట్రిషన్ కిట్టు సహాయకారిగా ఉంటుందని వైద్యాధికారి డాక్టర్ యశ్వంత్ కుమార్ అన్నారు. ఈరోజు లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రభుత్వం ద్వారా అందించిన న్యూట్రిషన్ కిట్లను 34 మంది వ్యాధిగ్రస్తులకు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పోషకాహార లోపం, పేదరికం సరిపోని జీవన పరిస్థితుల వలన టీబీ వ్యాప్తి పెరిగి ప్రమాదకర స్థితిలో మరణాలు సభవిస్తాయని అన్నారు. టీబీ వ్యాధిగ్రస్తులు పోషకాహారం మరియు క్రమం తప్పకుండా మందులు తీసుకోవడం వల్ల సులభంగా వ్యాధిని తగ్గించవచ్చన్నారు. టీబీ క్యాంప్ నిర్వహణ ద్వారా మండల వ్యాప్తంగా త్వరగా టీబీ రోగులను గుర్తించే అవకాశం ఉన్నదని కావున ప్రజలు గ్రామాల్లో నిర్వహించేటువంటి క్యాంపులను విజయవంతం




చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ,, పి హెచ్ ఎన్ ఓ నూర్జహాన్ బేగం సూపర్వైజర్ పద్మ ఇంద్రాల రామకృష్ణ ఉదయగిరి శ్రీనివాస్ ల్యాబ్ టెక్నీషియన్ రమేష్ ఏ ఎన్ ఎం లు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# వేసవికాలంలో ఖాళీ స్థలాలలో చెత్త చెదారం వరి పొలాల్లో కొయ్య కాళ్లకు నిప్పు అంటించరాదు...

**- ప్రమాదాలు జరుగుతున్నాయి కావున ప్రజలు, రైతులు జాగ్రత్తగా ఉండాలి .**

నెరెడుచెర్ల ఏప్రిల్ 28(నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరికీ విజ్ఞప్తి. మున్సిపాలిటీ పరిధిలో ఎండలు బాగా ఉన్నందున గాలి దుమ్ము ఎక్కువగా వస్తున్నందున ఎక్కడపడితే అక్కడ ఖాళీ ప్లాట్లలో కానీ రోడ్డుమీద కానీ చెత్త ఉందని మంటలు పెట్టవద్దని విజ్ఞప్తి. ఎందుకంటే ఎక్కడపడితే అక్కడ మంటలు పెడితే ఇండ్ల మధ్యన గడ్డివాములు , పొలాల దగ్గర కొయ్య కాళ్లకు మంటలు వేయరాదు మంట వేసిన చోట మీ మోటర్లు కరెంటు వైర్లు ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయి పశువులకు తగిలితే ప్రమాదం సంభవిస్తాయి, ఇప్పుడు ఎండల కాలం కాబట్టి మీరు ప్లాట్ లలో చెత్త ఉందని లేదా ఇండ్ల ముందల చెత్త ఉందని నిప్పు పెడితే అతి పెద్ద అగ్నిప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. ఎండాకాలం మంటలు ఆర్పడం చాలా కష్టం అవుతుంది కాబట్టి దయచేసి అందరూ ఎక్కడపడితే అక్కడ మంటలు పెట్టవద్దని విజ్ఞప్తి. మీ సామాజిక కార్యకర్త యారవ సురేష్



# గరిడేపల్లి లో గడ్డివాములు దగ్ధం

**- షార్ట్ సర్క్యూట్ తో 4 గడ్డివాములు దగ్ధం**
**- సుమారు 90 వేల రూపాయల వరకు ఆస్తి నష్టం**

గరిడేపల్లి ఏప్రిల్ 28 (నిజం చెబుతాం)సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో నాలుగు గడ్డివాములు దగ్ధమైనాయి. సోమవారం ఉదయం విపరీతమైన గాలి వీయడంతో విద్యుత్ ఖమ్మం పైన ఉన్న అల్యూమినియం వైర్లు ఒకదానిని ఒకదానిని ఒకటి తాకడం వలన నిప్పు మిరుగుపడి పక్కపక్కన ఉన్న నాలుగు గడ్డివాములు దగ్ధమైనాయి. వెంటనే స్పందించిన గ్రామస్తుల అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో అగ్నిమాపక సిబ్బంది వచ్చి సరైన సమయంలో మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో కొప్పు లచ్చయ్య



కొప్పు సైదులు కొప్పు బాలకృష్ణ కు చెందిన సుమారు 15 ట్రాక్టర్ల గడ్డివాములు దగ్ధమైనాయి. ఈ ప్రమాదంలో సుమారు 90,000 ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు.

# భూభారతి చట్టం - రైతుల చుట్టం

**- భూభారతి చట్టం - రైతుల చుట్టంభూమి హక్కులు భద్రం-భూ సమస్యల సత్వర పరిష్కారం-**
**- రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రాత్మక మార్పు-**
**- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ -**





చిలుకూరు, ఏప్రిల్ 28 ( నిజం చెపుతాం)రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు కోసం భూమి హక్కులు భద్రం కోసం భూసమస్యల సత్వర పరిష్కారం కోసం భూభారతి చట్టం రైతుల చుట్టమని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ అన్నారు.సోమవారం కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రంలో గల శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసినటువంటి భూభారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి చట్టం భూమి హక్కుల రికార్డు చట్టం – 2025 పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరై మాట్లాడుతూ. ప్రజల కోసం ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారాన్ని భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని జూన్ 2 నుండి ఆన్లైన్ భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందని తెలిపారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు.ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇక పై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూభారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను వివరిస్తూ భూభారతి చట్టంలో మ్యుటేషన్లు ఆటోమేటిక్ గా అవుతాయని 30 రోజుల్లో మ్యుటేషన్ కాకపోతే 31వ రోజు ఆటోమెటిగ్గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు.భూ భారతి అంశాలను రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని. చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఆర్డీఓ కార్యాలయాల్లో ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇక్కడ ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయ సహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ తెలిపారు.భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి జరిగేలా భూ వివాదాలు లేని చట్టంగా ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు.భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి ఆకాశము లేదని తెలిపారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు.రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ మాట్లాడుతూ. భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహనకల్పించారు. గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని,ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని,గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని,ఇప్పుడు మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని,ప్రతి అంశం భూభారతి పోర్టల్ ఉంటుందని ఎవరైనా వారి భూములకు సంబంధించిన పరిశీలించుకోవచ్చు అని వివరాలను తెలిపారు.ఈ కార్యక్రమంలో చిలుకూరు తహసీల్దార్ ధ్రువ కుమార్, చిలుకూరు ఎంపీఓ. ముక్కపాటి నరసింహారావు, మండల స్పెషల్ అధికారులు, మండల అధికారులు, పిఎసిఎస్ చైర్మన్లు, మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మండల ప్రజా ప్రతినిధులు, రైతులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం మండలం బిజెపి నూతన కమిటీ ప్రతిపాదన సమావేశం

భద్రాచలం ఏప్రిల్ 28 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ప్రభారి గూనూరు రమణగారి ఆద్వర్యంలో పేర్లు ప్రతిపాదన జరిగింది.ఇద్దరు ప్రధాన కార్యదర్శులు,8 మంది ఉ పాధ్యక్షులు,8 మంది కార్యదర్శులు, ఇద్దరు కోశాధికారలు,7 మంది మోర్చా ప్రెసిడెంట్ లు మొత్తం 27 మందిని ప్రతిపాదన చేసి జిల్లా కమిటీ కి,ప్రభారి గూడూరు రమణ గారి ద్వారాపంపటం జరిగింది.ఈ సమావేశం లో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, సీనియర్ నాయకులు ముళిశెట్టి రాంమోహన్ రావు,చెల్లుబోయిన వెంకన్న, మండల అధ్యక్షులు



ముత్యాల శ్రీనివాస్, ముత్యాల చంద్రశేఖర్, కుప్ప మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# సీఐ ఎం నాగరాజు ని సన్మానించిన,శుభాకాంక్షలు తెలియజేసిన భద్రాచలం బ్లడ్ ఆర్గనైజర్స్

భద్రాచలం ఏప్రిల్ 28 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పట్టణ సీఐ ఎం.నాగరాజు,నిమర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన భద్రాచలం బ్లడ్ ఆర్గనైజర్స్.అలాగే భద్రాచలం ట్రాఫిక్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై తిరుపతి,ని కూడా పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో బ్లడ్ ఆర్గనైజర్ మహమ్మద్ సింధా, కొప్పుల మురళి, మల్లెల లోకేష్, గాడి. విజయ్, ఎస్.కె మస్తాన్ పాల్గొన్నారు.



# చదువుల తల్లి గౌతమికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయం

**- దృఢ సంకల్పంతో లక్ష్యాన్ని సాధించాలి**
**- మన్నేపల్లి సత్యనారాయణ**

బోనకల్, ఏప్రిల్ 28. నిజం చెపుతా%శీ%:- మండల పరిధిలోని రావినూతల గ్రామానికి గ్రామానికి చెందిన చదువుల తల్లి చేబ్రోలు గౌతమికి సోమవారం ఖమ్మంలో శ్రీనగర్ కాలనీ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేబ్రోలు గౌతమికి 25 వేల రూపాయల నగదును బహుమతిగా అందజేసారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ... ఇంటర్ మొదటి సంవత్సరం తన తల్లిదండ్రులు నెలల వ్యవధిలో మృతి చెందినప్పటికీ మనసులో ఎంత విషాదకరమైన బాధ ఉన్నప్పటికీ బాధలన్నీ అధిగమించి విద్యారంగమే జీవితానికి దిక్సూచిగా అనుకుని క్రమశిక్షణతో చదివి తెలంగాణ రాష్ట్రంలో రెండవ ర్యాంకు సాధించి ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా గౌతమి నిలిచిందని వారు అభినందించారు. రాబోవు రోజుల్లో క్రమశిక్షణతో చదివి దృడ సంకల్పంతో ముందుకు సాగాలని వారు కోరారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిని చేరుకొని సమాజంలో అత్యున్నత స్థానం పొందాలని గౌతమికి



సూచించారు.. ఏ విద్యార్థి అయినా ఈరోజు కష్టపడి చదివితే రేపటి రోజు ఫలితాలు వారి జీవితాన్ని మార్చే విధంగా ఉంటాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో.. మన్నేపల్లి సత్యనారాయణ, వీరయ్య, గోగినేని వెంకటేశ్వర్లు, చిత్తలూరి రామారావు, ప్రసాద్ రెడ్డి, జానయ్య, డాక్టర్ ఎస్ జై సింహ, బోనకల్ మండలం మాజీ జెడ్పిటిసి బానోతు కొండ, గౌతమీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సుశీలమ్మకు సిపిఐ ఘన నివాళి...

**- నివాలర్పించిన సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం.**
**- నివాలర్పించిన పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు**

బోనకల్: ఏప్రిల్ 28. నిజం చెపుతాం: సిపిఐ సీనియర్ నాయకులు అమరజీవి తూము ప్రకాశ రావు సతీమణి, రాయన్నపేట మాజీ సర్పంచ్, సిపిఐ నాయకురాలు తూము సుశీలమ్మ (85) అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందారు. మృత దేహాన్ని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్, కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు, తాటి వెంకటేశ్వరావు, ఏనుగు వెంకటేశ్వరరావు, యర్రా బాబు, బెజవాడ రవి, మందడపు రాణి, తోట రామాంజనేయులు, యంగల ఆనందరావు,పోటు కళావతి, తాటి నిర్మల తదితరులు పార్టీ పతకాన్ని కప్పి, పూలమాలలతో నివాళులు అర్పించారు. మృతురాలికి కుమారుడు, ఇద్దరూ కుమార్తెలు ఉన్నారు. సుశీలమ్మకు నివాళులు అర్పించిన వారిలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పోతినేని సుదర్శన్, టీడీపీ రాష్ట్రహాఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం, టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లమల వెంకటేశ్వరావు, ప్రముఖ వైద్యులు పారుపల్లి గోర్కీ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరావు, సిపిఎం మండల కార్యదర్శి కిలారీ సురేష్, కాంగ్రెస్ నాయకులు కరివేద సుధాకర్, ఆత్మ కమిటీ ఛైర్మన్ కర్నాటి రాంకోటేశ్వరావు, మాజీ జడ్పీటీసీ బానోతు కొండా, టిఆర్ఎస్ నాయకులు చావా హన్మంతరావు, పారా ప్రసాద్, సిపిఐ సీనియర్ నాయకులుహావల్లెబోయిన జానయ్య, బొమ్మినేని



హన్మంతరావు, పారుపల్లి నరసింహా రావు, కొంగర రామారావు, ఏలూరి పూర్ణచంద్రరావు, వల్లెబోయిన వీరభద్రం, తోటపల్లి ఆనందరావు, మడుపల్లి వేంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మన్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు తమ్మారపు బ్రహ్మయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, మరీదు బరకయ్య, ఆర్ఎంపిడబ్ల్యూఏఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, ఏఐకెఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు, ఎన్ఆర్ఐ పేరెంట్ అసోసియేషన్ సభ్యులు మేదరమెట్ల స్వరూపరాణి, కాంగ్రెస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ముస్లిం సంఘం నాయకులు అబ్బాస్, మాజీ సర్పంచ్ మారుపల్లి ప్రేమ్ కుమార్, టి ఆర్ ఎస్ నాయకులు పారా ప్రసాద్, గద్దెల వెంకటేశ్వర్లు, యంగల కనకయ్య, ఉయ్యూరి రాధాకృష్ణ, వల్లేబోయిన కొండలు, పైడిపల్లి సత్యనారాయణ, జంగా రవికుమార్.సిపిఐ నాయకులు ఏనుగు గాంధీ, ఏపూరి లతాదేవి తడితరులు నివాళి అర్పించారు

# వరంగల్ బీఆర్ఎస్ సభ గ్రాండ్ సక్సెస్

**- తరలివచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు**
**- మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు**

భద్రాద్రి కొత్తగూడెం (నిజంచెపుతాం):వరంగల్ ఎల్కతుర్తి లో జరిగిన బీఆర్ఎస్ సభ గ్రాండ్ సక్సెస్ అయిందని సభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి తరలివచ్చిన ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లుగా మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత దేశ చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో సభ విజయవంతం అయిందన్నారు. తన నలభై ఏళ్ళ రాజకీయ జీవితంలో ఇలాంటి సభ చూడలేదన్నారు. నభూతో న భవిష్యత్ అన్న రీతిలో ప్రజలు స్వచ్ఛందంగా లక్షలాదిగా తరలి రావడం జరిగిందన్నారు. ఉద్యమ నేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. తెలంగాణలో బి ఆర్ ఎస్ పార్టీకి తిరుగులేదని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ బీజేపీ పార్టీలని బొంద పెట్టడం ఖాయమన్నారు. కొత్తగూడెం నియోజక వర్గం నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడం



హర్షణీయమన్నారు. తనపై ఎంతో నమ్మకం విశ్వాసంతో సభకు వచ్చిన ప్రజలకు జీవితాంతం రుణపడి ఉ ంటానన్నారు. నియోజక వర్గంలో ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు చేసినా బయటపడేది లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటిఆర్ నేతృత్వంలో కష్టపడి పని చేసి కొత్తగూడెం నియోజకవర్గంలో పార్టీని పునర్వైభవం దిశగా తీసుకు వస్తానని చెప్పారు. వరంగల్ సభను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు సహకరించిన కొత్తగూడెం గులాబీ శ్రేణులకు ప్రజలకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నట్లుగా వనమా పేర్కొన్నారు.

# కోడిపందాలపై ఉక్కుపాదం మోపండి...

**- రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టండి**
**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**
**- దమ్మపేట పోలీస్ స్టేషన్ సందర్శన**
**- అధికారులకు సిబ్బందికి పలు సూచనలు**

భద్రాద్రి కొత్తగూడెం (నిజంచెపుతాం):కోడిపందాలు పేకాట బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. సోమవారం దమ్మపేట పోలీస్ స్టేషన్ ను ఎస్పీ రోహిత్ రాజు సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. కోడిపందాలు పేకాట బెట్టింగు లు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాల కదలికలపై నిఘా పెంచి దొంగతనాల కట్టడికి కృషి చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే



ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట సిఐ నాగరాజు రెడ్డి దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతు దగ్గర వడ్లను కొనుగోలు చేయాలి

### - కలెక్టర్ వెంటనే స్పందించాలి... సిపిఐ డిమాండ్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: ప్రభుత్వం రైతు వద్ద నుండి వడ్లను నేరుగా కొనుగోలు చేయాలని సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్ ,సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎస్కే సర్వర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం నాడు సమితి సింగారంలోని రైతు వడ్లు కొనుగోలు కేంద్రాన్ని సిపిఐ నాయకులు సోమవారం సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ప్రభుత్వం సన్న వడ్లను కొంటామని చెప్పి ప్రకటించినది, కానీ నేడు గ్రామాలలో సన్న వడ్లు వేసి పంట చేతికి వచ్చిన తర్వాత రైతులు దగ్గర నుండి ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని దీని వలన రైతులు అడ్డికి పావిసేరు ప్రైవేట్ కాంట్రాక్టు వారికి అమ్మే పరిస్థితి ఉందని. దీనివలన, వీరికి ప్రభుత్వం నుండి రావాల్సినటువంటి బోనస్ కూడా నష్టపోతున్నారని వారు ఆరోపించారు. ప్రతి సన్న వడ్లు కొంటామని చెప్పినటువంటి ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు కొనలని వారి ప్రశ్నించారు ఆరు కాలం కష్టపడి శ్రమించి పండించినటువంటి పంట చేతికి వచ్చిన తర్వాత ప్రభుత్వం పంటను కొనుగోలు చేయకపోవడం వలన రైతు దిగాలతో ఇబ్బంది పడుతున్నాడని ,అధికారులకు ఈ విషయం తెలిసిన ఏమాత్రం పట్టించుకోవడం లేదని వారు అన్నారు.ఇప్పటికైనా సంబంధిత వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు,, జిల్లా కలెక్టర్ దీనిపై దృష్టి సారించాలని రైతుల నుండి నేరుగా ప్రభుత్వం సన్నవడ్లు ను కొనుగోలు చేసి వారిని అన్ని రకాలుగా ఆదుకోవాలని, లేని పక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతులు యనమల సుధాకర్ పి.శ్రీలత, వెంకటేశ్వర్లు గుండి నారాయణ, నరసింహారావు ,సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు జక్కుల రాజబాబు, ఎస్డి ఉమర్ రైతులు పాల్గొన్నారు.

## పరీక్ష భయం పోగొట్టేందుకే నమూనా పరీక్షలు...

### - మాగంటి ప్రసాద్ బాబు రమేష్ బాబు....!
### - విజయవంతమైన లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల ఎంసెట్ మోడల్ పరీక్ష



భద్రాచలం ఏప్రిల్ 28 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:విద్యార్థులలో పోటీ పరీక్షల భయాన్ని పోగొట్టేందుకు ముందస్తు మోడల్ పరీక్షలు ఎంతగానో దోహదపడతాయని లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు రమేష్ బాబులు అన్నారు. సోమవారం లిటిల్ ఫ్లవర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంసెట్ మోడల్ పరీక్ష పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఎంసెట్ మోడల్ పరీక్షలను నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా మూడు దఫాలుగా ఈ మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పరీక్షకు విద్యార్థుల నుండి అపూర్వ స్పందన లభిస్తుందని 110 మంది విద్యార్థులు ఈ మోడల్ పరీక్షకు హాజరయ్యారని అన్నారు. విద్యార్థులు మానసిక ధైర్యంతో ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలకు హాజరు కావాలని తద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని ప్రసాద్ బాబు రమేష్ బాబులు విద్యార్థులకు సూచించారు . ఎంసెట్ కోచింగ్ లో అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే తయారుచేసిన ప్రశ్నాపత్రం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల గణితం అధ్యాపకులు ఎండి బషీర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నడుం బిగించిన మత గురువులు

### - ఎయిడ్ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరిప్రసాదరావు
### - ఎయిడ్ మణుగూరు మండల సి ఎస్ ఎం నాగుల జ్యోతి




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం బాల్యవివాహాలు లేని భారతదేశంలో చూడడమే మనందరి లక్ష్యం కావాలని వివిధ మత గురువులు పునరుద్ఘాటించారు ఈనెల 30 అక్షయ తృతీయ సందర్భంగా బాల్య వివాహాలు జరిగే ప్రమాదం ను ముందుగా ఊహించిన యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) మరియు యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ భాగస్వామ్యంతో గత రెండు రోజులుగా ప్రముఖ దేవాలయాల అర్చకులు క్రైస్తవ మత పెద్దలు మరియు ముస్లిం మత గురువులు సహాయ సహకారాలతో బాల్య వివాహాలు చేయబోమని ప్రతిజ్ఞ చేస్తూ ప్రముఖ ప్రాంతాలలో ప్రజల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది అక్షయ తృతీయ నాడు వివాహం చేసుకుంటే ఆ కుటుంబానికి మంచి జరుగుతుందని విశ్వాసంతో బాలలను కూడా బలిపశువును చేయడం ఎంత మాత్రం ఆమోదయోగం కాదని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఎయిడ్ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరిప్రసాదరావు పేర్కొన్నారు ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం మరియు సూర్యపేట జిల్లాలలో తమ సంస్థ ద్వారా వందకు పైగా ప్రదేశాలలో వివిధ రకాల మత పెద్దల సహకారంతో పదివేల మంది ప్రజలను చేరుకొని బాల్య వివాహ నిరోధక చట్టంపై అందువలన కలిగి నష్టాలపై అవగాహన కల్పించామని తెలిపారు జాతీయ ఆరోగ్య మిషన్ వారి నివేదిక ప్రకారం 23.3% గా ఉన్నటువంటి బాల్యవివాహాలను ఐదు శాతానికి 2030 కల్లా తగ్గించేలా ఉద్యమ కార్యాచరణతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా 2022లో దేశవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో మొదలుపెట్టినటువంటి ఈ బాల్య వివాహ ముక్తభారత్ క్యాంపెయిన్ ఇప్పుడు దేశమంతా విస్తరించిందని పేర్కొన్నారు ఇది ఒక చారిత్రక అవసరంగా భావించి ప్రతి ఒక్కరు కూడా దీనిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు సుప్రీంకోర్టు వారు కూడా ఇది ఒక మైలురాయిగా మిగిలిపోనిందని వ్యాఖ్యానించడం గమనార్హం కావున మత పెద్దలు అందరూ కూడా వివాహం చేయబోయే సమయంలో తప్పనిసరిగా వారి యొక్క వయస్సును నిర్ధారించుకొని 18 సంవత్సరాలు నిండితేనే ఆడపిల్లకు, 21 సంవత్సరాలు నిండితేనే మగ వ్యక్తికి వివాహం జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూజారులు చర్చి పాస్టర్లు ముస్లిం మత పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో "అన్వేషిత" హర్రర్ మూవీ చిత్రీకరణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: క్లాప్ బోర్డ్ ఫిల్మ్ స్టూడియో బ్యానర్ పైఅభిరామ్ మూవీస్ సమర్పణలో, నిర్మించనున్న హర్రర్, ఎంటర్టైన్మెంట్ తో కూడిన "అన్వేషిత", చిత్రంలో నటించుటకు నూతన నటీనటులకు ఆహ్వానం పలుకుతున్నట్లు చిత్రం యూనిట్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే ఒకటి రెండు తేదీలలో మణుగూరు వాసవి గార్డెన్, హోటల్లో ఆడిషన్స్ ( సెలక్షన్స్) నిర్వహిస్తున్నట్లు, నూతన దర్శకురాలు శివాని తెలిపారు. ఆడిషన్స్ లో పాల్గొను నటీనటులు పూర్తి బయోడేటా తో పాటు రెండు ఫుల్ సైజ్ ఫోటోలతో హాజరు కావాలని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతాయని తెలిపారు. సెలక్షన్స్ లో పాల్గొను నటీనటులు సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిత్రానికిప్రొడ్యూసర్లుగా శివశంకర్, కుమార్ మిట్టపల్లి,గురజాల గోపి,కెమెరామెన్, కుమార్ పోస్ట్ ప్రొడక్షన్ ధీరజ్ ఆర్ట్స్ కథ, స్క్రీన్‌ప్లే, మాటలు అజయ్.సంగీతం వి. అర్. రావు. కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం పరిసర ప్రాంతాల్లో 25 రోజుల సింగిల్ షెడ్యూల్ లో సినిమా చిత్రీకరణ పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు..ఈ సినిమాకి స్థానిక టాలెంట్‌ను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో, ఖమ్మం జిల్లా పరిధిలోని నటనకు ఆసక్తి ఉన్న కొత్తవారిని ఎంపిక చేయనున్నామని తెలిపారు. పూర్తి వివరాల కోసం,7732066833,8464944245 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే



భద్రాచలం ఏప్రిల్28 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దుమ్ముగూడెం మండలం, చింతగుప్ప పంచాయతీ, సజ్జానపురం గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయ ప్రతిష్ట ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,అనంతరం ఎమ్మెల్యే, చేతుల మీదగా రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని మనసారా కోరుకుంటు పూజలు చేశారు.ఆలయ కమిటీ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,ని శాలువాతో సత్కరించారుఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## పుల్వామా దాడిపై మణుగూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ర్యాలీ






మణుగూరు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ ఏప్రిల్ 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పుల్వామా ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ సోమవారం ఒక విస్తృత ర్యాలీ నిర్వహించారు మణుగూరు మండల కేంద్రంలో స్థానిక విలేకరులు, వివిధ, సామాజిక సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.ర్యాలీ సందర్భంగా ఉగ్రవాద చర్యలను ఖండిస్తూ విలేకరులు క్యాండిల్ ర్యాలీలతో నినాదాలు పాకిస్తాన్ డౌన్ డౌన్ ఉగ్రవాదం నశించాలి అంటూ ర్యాలీ నిర్వహించారు మణుగూరు పట్టణ ప్రధాన వీధుల్లో ప్రదర్శనగా సాగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిండిగా వెంకట్ మరియు మారుతి శ్రీను మాట్లాడుతూ, "దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన అమర జవాన్లకు మనం ఎప్పటికీ రుణపడి ఉంటాం. ఈ దాడిని దేశం మర్చిపోలేదు అన్నారు పుల్గమ దాడిలో 28 మంది హిందువులను హతమార్చిన పాకిస్తాన్ ను భారతీయులు అందరూ దేనికైనా సిద్ధమని అన్నారు ఈ కార్యక్రమంలో మణుగూరు మండల విలేకరులు మణుగూరు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పిండిగా వెంకట్ మారుతి శ్రీను షబీర్ పాషా స్టాలిన్ పాపారావు ప్రేమ్ ఏడుకొండలు కిరణ్ శ్యామ్ ఉల్లి రామారావు మీడియా టుడే వాసు నక్క సురేష్ నిజం చెపుతాం జిల్లా బ్యూరో సత్యనారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు,

## ఉగ్రవాదానికి వ్యతిరేకంగా గొంతెత్తిన ముస్లిం సోదరులు




### - పహల్గామ్ లో జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం
### - దాడిని నిరసిస్తూ ముస్లింల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లో జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తూ మణుగూరు మండల కేంద్రం లో ముస్లిం మిల్లత్ కమిటీ సోదరి,సోదరీమణులు సోమవారం సాయంత్రం కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ శాంతి ర్యాలీ సురక్ష బస్టాండ్ నుండి తెలంగాణ చౌరస్తా మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులు చనిపోయిన వారికి నివాళులర్పించారు. ఉగ్రదాడులకు వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తూ గొంతెత్తి.. నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. దేశంలో ఉగ్రవాద చర్యలకు పాల్పడే వారిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం చాటుతుందని కులమతాలకు అతీతంగా ప్రజలంతా కలిసికట్టుగా ఉంటున్నామన్నారు. దేశంలో మతసామరస్యాన్ని చూసి ఓర్వలేక ఉగ్రముకలు పాశావికంగా కాల్పులు జరపడం పిరికిపంద చర్య అన్నారు. ఇస్లాం అంటేనే శాంతి అని ఇస్లాంలో హింసకు తావు లేదన్నారు. ఎవరెన్ని కుట్రలు, దాడులు చేసిన దేశంలో మతసామరస్యాన్ని విడదీయ లేదన్నారు. ఇలాంటి ఘటనాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ శాంతి ర్యాలీలో... ముస్తఫా, నూరుద్దీన్, ఎక్సలెంట్ యూసఫ్, సిరాజ్, రఫీ ఉమర్, కుద్దూస్ ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడులను నిరసిస్తూ జర్నలిస్టుల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ ఏప్రిల్ 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం : కాశ్మీర్ పహల్గామ్ లో అమాయక పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ మణుగూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టు లందరూ కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన 26 మంది ఆత్మ శాంతించుటకు కొవ్వొత్తులతో నివాళి అర్పించి మౌన పాటించారు. ఈ సందర్భంగా ప్రింట్ మీడియా అధ్యక్షులు పిండిగ వెంకట్ , సెక్రటరీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాద దాడి ఒక నీచమైన చర్య అని మండిపడ్డారు. భారత దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఉగ్రవాదులు జమ్ము కాశ్మీర్ లోని పహాల్గంలో పర్యాటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరపడం అమానుషమన్నారు. ఇలాంటి దాడులతో భారతీయ స్ఫూర్తిని చెదరగొట్టలేరన్నారు. ఇలాంటి ఘటనలు మరల పునరావృతం కాకుండా మతోన్మాద ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిండిగా వెంకట్ తోపాటు మారుతి శ్రీనివాస్, షాబీర్ పాషా, వాసు, ప్రేమ్ కుమార్, లెనిన్, శ్రీను, పులిపాటి పాపారావు, శ్యామ్, సత్యనారాయణ, రాబిన్ కుమార్, కిరణ్, దాసరి వెంకట్ ప్రెస్ క్లబ్ మిత్రులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలి

**- సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ కమలాకర్, భూమాన్న**




తలమడుగు ఏప్రిల్ 28( నిజం చెపుతాం ప్రతినిధి): తలమడుగు మండలం ఉండం గ్రామంలోనీ ప్రజలకి ఉపాధి హామీ కూలీలకు ఆర్థిక అక్షరాస్యత పై సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ కమలాకర్ భూమాన్న అవగాహనా కల్పించారు భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఎస్బిఐ సౌజన్యంతో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ బ్యాంక్ అకౌంట్ కలిగి ఉండాలని బ్యాంకు సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సంపాదన ఖర్చులకు అనుగుణంగా బడ్జెట్ ప్రణాళిక రూపొందించుకొని డబ్బులు పొదుపు చేసుకొని ఆర్థికంగా ఎదగలన్నారు డిజిటల్ బ్యాంకింగ్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు డిజిటల్ బ్యాంకింగ్ ద్వారా లావాదేవీలు సులభతరం అవుతాయని అలాగే ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన సుకన్య సమృద్ధి యోజన అటల్ పెన్షన్ యోజన ఎన్పీఎస్ వాత్సల్య పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు భీమా చేసుకోవడం ద్వారా కుటుంబాలకు ధీమా ఉంటుందని అన్నారు బ్యాంకు సేవలలో లోపం వస్తే ఆర్.బి.ఐ అంబుడ్స్ మ్యాన్ కు టోల్ ఫ్రీ నెంబర్ 14448 ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు సైబర్ నేరగాళ్ల మోసాలు రోజురోజుకు పెరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ాఉండాలని తెలియని వ్యక్తుల ఫోన్లకు మెసేజ్ లకు స్పందించవద్దని బ్యాంకు ఖాతా ఆధార్ వివరాలు ఓటీపీ లు ఎవరికి చెప్పవద్దని తెలిపారు మొబైల్ కి వచ్చే లింకులు ఓపెన్ చేయవద్దని సూచించారు ఒకవేళ మీరు మోసపోయరని ఎలాంటి అనుమానం వచ్చినా సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కు సంప్రదించాలని లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయాలని తెలిపారు కిసాన్ క్రెడిట్ కార్డ్ గురించి తెలియజేశారు రైతులు సకాలంలో పంట రుణాలు చెల్లించాలన్నారు సకాలంలో పంట రుణాలు చెల్లించడం ద్వారా వడ్డీ తక్కువ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వర్ కూలీలు లస్మన్న అఫ్సర్ లక్ష్మి తులిషమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించండి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



నిర్మల్ జిల్లా ప్రతినిధి (నిజం చెప్పుతాం) కలెక్టరేట్ నిర్మల్. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.హొహొహొసోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు.హొహొరైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వంటి అంశాలపై ప్రజలు తమ సమస్యలను నివేదించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలని, శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన దరఖాస్తులకు సంబంధించి వివరాలను రిమార్కుల విభాగంలో స్పష్టంగా నమోదు చేయాలని, దరఖాస్తుదారులకు పరిష్కారం గురించి సమాచారం అందించాలన్నారు.హొఅధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో జిల్లాలో మారుమూల ప్రాంతాల ప్రజలకు సహాయార్థం ఏర్పాటు చేసిన టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి ఫోన్ కాల్స్ ద్వారా దరఖాస్తులు స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారులకు పంపించి తక్షణమే పరిష్కారం చేపట్టాలని సూచించారు. దరఖాస్తు వివరాలను వాట్సప్ ద్వారా స్వీకరించి, సమస్య నమోదుకు సంబంధించిన రసీదులను దరఖాస్తుదారులకు పంపించారు. ప్రజలు ఇంటినుంచే 91005 77132 నంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలు తెలియజేసి, వాట్సప్ ద్వారా దరఖాస్తులు పంపవచ్చని కలెక్టర్ తెలిపారు.హొహొహొ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయండి

**- నిర్మల్ కలెక్టర్ తో జేఏసీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ నరసయ్య**



నిర్మల్ కలెక్టరేట్ ఏప్రిల్ 28(నిజం చెపుతాం ప్రతినిధి) కలెక్టర్ గారు మా సమస్యని ఆలకించరు మా వైపు ఒకసారి చూడరు ఇష్ట రాజ్యాంగ ఇందిరమ్మ కమిటీలు గ్రామసభ లేకుండా ఎన్నిక తదనంతరం నచ్చిన వారికే ఇల్లు మంజూరు పై సోమవారం రోజు వికలాంగుడు కలెక్టర్ తో తమ సమస్యను విన్నవించుకున్నారు వివరాల్లోకి వెళితే దిలావర్ పూర్ మండలం కాల్వ గ్రామానికి చెందిన జాయింట్ యాక్షన్ కమిటీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు చింతపండు నరసయ్య 50% అంగవైకల్యంతో బాధపడుతూ కాలం వెళ్లదీస్తున్న కనీసం ఉ ండడానికి ఇల్లు నిర్మించుకుందామని కోటి ఆశలతో ఉన్న చివరికి నిరాశ మిగిల్చారు ఇందిరమ్మ కమిటీ సభ్యులు అని కలెక్టర్ తో తమ గోడును వే లబోసుకున్నారు మేడం కలెక్టర్ గారు ఇప్పటికైనా స్పందించి ఎటువంటి గ్రామసభలు లేకుండా ఇందిరమ్మ కమిటీలు లబ్ధిదారులు ఎంపిక పారదర్శకంగా జరుగుతలేదు కావున తమరు యొక్క విషయంపై దృష్టి పెట్టి న్యాయం చేయాలని నా గ్రామం తో పాటు అనేక గ్రామాలు కూడా ఇలాంటి సమస్యలతో బాధపడుతున్నారని ఆయన కలెక్టర్ ముందు వాపోయారు ఇప్పటికైనా కమిటీలను రద్దు చేసి గ్రామస్తుల సమక్షంలో కొత్త కమిటీ ఏర్పాటు చేయాలని ఆయన ఆవేదన చెందారు ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు

# బీ ఆర్ఎస్ మహా సభ సూపర్ సక్సెస్ మారబోయిన రవి యాదవ్



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 28 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ లోని యువ నాయకుడు మారబోయిన రవి యాదవ్ పిలుపు మెరుకు నిన్న జరిగిన బిఆర్ఎస్ పార్టీ రాజతోత్సవ సభను విజయవంతం అవ్వడానికి సహకరించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని ప్రతి ఒక్క బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, యువ నాయకులు, మహిళా కార్యకర్తలకు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, సోషల్ మీడియా వారియర్స్ కు, మీడియా మిత్రులకు చిన్న, పెద్ద అని తేడా లేకుండా బాపు కోసం పార్టీ కోసం వచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాల్లో ఇంతే చురుకుగా పాల్గొంటారని ఆశిస్తూ అందరికీ ఇవే నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.జై తెలంగాణ జై కెసిఆర్ మీ మారబోయిన రవి యాదవ్ గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ శేరిలింగంపల్లి నియోజకవర్గం.

# ప్రజలు మళ్ళీ కెసిఆర్ నాయకత్వాన్నే కోరుకుంటున్నారు

**- రజతోత్సవ సభను విజయవంతం చేసిన ప్రతీ కార్యకర్తకు ధన్యవాదాలు ఆనాటి తెలంగాణ ఉద్యమం మళ్ళీ కనిపించింది**
**- ప్రజలు కేసీఆర్ గారినే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారు**
**- సభలో జనం కాదు మహా ప్రభంజనం**
**- సుంకిడిలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే అనిల్ జాధవ్**



తలమడుగు ఏప్రిల్ 28( నిజం చెపుతాం ప్రతినిధి ): బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాల సందర్భంగా ఎల్కతుర్తి ఎక్స్ రోడ్డు వద్ద నిర్వహించిన భారీ బహిరంగ సభ ను విజయవంతంగా పూర్తి చెయ్యడం లో భాగస్వామ్యం అయినా నియోజకవర్గం ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు ఎమ్మెల్యే అనిల్ జాదవ్. సోమవారం తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గారు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ ముందుగా బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు భారీ ఎత్తున తరలి వచ్చిన బోథ్ నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు రెండు చేతులు జోడించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. సభలో జనం కాదు అది ప్రభంజనం అని అన్నారు 2001 లో వచ్చిన తెలంగాణ ఉద్యమ జోష్ మళ్ళీ కనిపించిందని అన్నారు ప్రభుత్వం పోలీసులతో కలిసి ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలను సభకు రానివ్వకుండా అడ్డుకున్నా సభ 100% విజయవంతం కావడం ఒక చరిత్ర అని అన్నారు. ఈ సభతో తెలిసిపోతుంది కాంగ్రెస్ పై ప్రజలు ఎంత మండిపాటుగా ఉన్నారో అని రానున్నది ముమ్మాటికీ కెసిఆర్ నాయకత్వం లోని బీఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు. ఈ సభతో ఇన్నాళ్లు కెసిఆర్ మీద బారసా పార్టీ మీద ఎగిరిన నోర్లు మూత పడ్డాయాని తెలంగాణ ప్రజల కోసం నిస్వార్థం గా పని చేసేది కేవలం తమ బారసా పార్టీ మాత్రమే అని తెలిపారు.ఈ కార్యక్రమం లో నాయకులు తోట వెంకటేష్ పిడుగు అభిరాం రెడ్డి కేదారిశ్వర్ రెడ్డి అబ్దుల్లా కిరణ్ మొట్టే కిరణ్ కుమార్ మేకల రవికాంత్ సునీత రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# యాదవ్ విద్యావంతుల రాష్ట్ర గౌరవ సలహాదారులు భేరి రామచందర్ యాదవ్...



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 28 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – సంగారెడ్డి జిల్లా డాక్టర్ బి పాండురంగారావు యాదవ్ యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రాజకీయ అవగాహన తరగతులు ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యాదవ్ విద్యావంతుల రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్, యాదవ్ విద్యావంతుల రాష్ట్ర గౌరవ సలహాదారులు భేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ యాదవులకు బీసీలకు విద్యా ఉద్యోగ రంగాలలో అధికారం రావాలంటే బీపీ మండల్ 40 సిఫారసులకై పోరాటం చేయాలని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో బీపీ మండల్ విగ్రహాలు పెట్టాలి అని అన్నారు. యాదవులు బీసీలు ఏకమై బీపీ మండల్ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. బీపి మండల్ కు భారతరత్న ఇవ్వాలి అని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బిపి మండల్ జయంతి వర్ధంతిలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా చేయాలి అని డిమాండ్ చేశారు. భేరి రామచంద్ర యాదవ్ యాదవులు బీసీలు ఏకమై విద్యా ఉద్యోగ ఆరోగ్య అభివృద్ధి రాజకీయ హక్కులకై పోరాటాలు చేయాలని అన్నారు.యాదవ విద్యావంతుల వేదిక సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షులు డాక్టర్ బి. పాండురంగారావు యాదవ్ నేతృత్వంలో, ప్రధాన కార్యదర్శి తోకల రాజు యాదవ్ సమన్వయంతో, 28 ఏప్రిల్ 2025న జిల్లా స్థాయి రాజకీయ అవగాహన తరగతులు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. సాయంత్రం 4 గంటలకు పూజా కార్యక్రమంతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ చలకాని వెంకట్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు, హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన తన ప్రసంగంలో యువతలో రాజకీయ చైతన్యానికి, సమాజ అభివృద్ధికి విద్యావంతుల పాత్ర ఎంత ముఖ్యమో వివరించారు. తర్వాత నిర్వహించిన అవగాహన తరగతుల్లో ప్రఖ్యాత వక్తలు వివిధ అంశాలపై ఉపన్యాసాలు ఇచ్చారు, యాదవుల చరిత్ర – సంస్కృతి – విద్యావంతుల పాత్ర పై బేరి రామచేందర్ యాదవ్ విశ్లేషణాత్మకంగా మాట్లాడారు. ధరణి పోర్టల్, భూభారతి మరియు భూ న్యాయ సంబంధిత సమస్యలు పై నాగరాజు యాదవ్ అడ్వకేట్ ప్రాసంగిక అవగాహన కల్పించారు. యాదవ సమాజంలో మూఢనమ్మకాలు నిర్మూలన, బాల్యవివాహాల నివారణ అంశంపై దుడి మెట్ల శ్రీనివాస్ యాదవ్ గారు సమగ్ర విశ్లేషణ చేశారు. రాజ్యాంగ ప్రాముఖ్యత మరియు సమకాలీన రాజకీయాల్లో యాదవుల పాత్ర గురించి చలకాని వెంకట్ యాదవ్ విలక్షణంగా వివరించారు. కుల సంఘాల అవసరం, సమాజ సంఘటనా శక్తి పై ఆవుల వెంకటేష్ యాదవ్ భావోద్వేగంతో మాట్లాడారు. మహిళా రిజర్వేషన్స్ – సబ్ కోట అంశం పై జయలక్ష్మి యాదవ్ మరియు బాలు యాదవ్ చక్కటి అవగాహన కల్పించారు. ఈ అవగాహన తరగతుల ద్వారా యువతలో రాజకీయ అవగాహన పెంపొందించడంతో పాటు, సమాజ సేవ దిశగా కొత్త దారులు తెరుచుకుంటాయని నిర్వాహకులు తెలిపారు. పలువురు జిల్లా నాయకులు, విద్యావంతులు, యువత ఈ కార్యక్రమంలో అందెల కుమార్ యాదవ్, సంగారెడ్డి జిల్లా విద్యావంతుల వేదిక ఉపాధ్యక్షులు శివ కుమార్ యాదవ్, బేరి చంద్రశేఖర్ యాదవ్, యాదవ్ పెద్దలు మహిళా సోదరులు యువజన నాయకులు పాల్గొని తమ ఆశయాలను పంచుకున్నారు.సభ చివర్లో యాదవ విద్యావంతుల వేదిక నాయకులు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ తరహా కార్యక్రమాలను మరింత విస్తృతంగా జిల్లాలో నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు డా. బి. పాండురంగరావు యాదవ్ తెలియజేశారు.

# చదువు కు పేదరికం అడ్డు కాదు...



**- తండాలో పుట్టిన బిడ్డా %ఖ్రూజ% లో 68వ ర్యాంక్ సాధించిన జాదవ్ సాయిచైతన్య ని సన్మానించి శు భాకాంక్షలు తెలిపిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి**

తలమడుగు ఏప్రిల్ 28( నిజం చెపుతాం ప్రతినిధి ): తలమడుగు మండలంలోని పల్లి (బి)లో జాదవ్ సాయిచైతన్య ఐఏఎస్ గా ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాబురావు మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ కళ్యాణం రాజేశ్వర్ తో కలిసి సాయి చైతన్య మరియు వారి తల్లిదండ్రులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ మండల జడ్పీటీసీ గణేష్ రెడ్డి. ఆడే గజేందర్ మాట్లాడుతూ తండాలో పుట్టిన బిడ్డా పేదరికంలో పుట్టి కష్టపడి సివిల్ లో 68వ ర్యాంక్ సాధించిన సాయి చైతన్యకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు వారు ఐఏఎస్ గా ఎంపిక అవడం గ్రామానికే కాదు మండలానికి జిల్లా కే గర్వకారణం అని అన్నారు జాతి పేరు నిలబెట్టిన ఆయనను ఆదర్శంగా తీసుకొని చదివి మరిన్ని ఉద్యోగాలు పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ నాయకులు మృతుడు కాటం గౌడ్ కుటుంబాన్ని పరామర్శ

మాడ్గుల ఏప్రిల్ 28 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు రౌతు కాటం గౌడ్ ఇటీవల మృతి చెందాడు.సోమవారం జరిగిన ఆయన దశదినకర్మలో తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్,ఆ గ్రామ మాజీ సర్పంచ్ సూదిని సునీత కొండల్ రెడ్డి పాల్గొని మృతుడు కాటం గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సామల నిరంజన్ గౌడ్, మసన విష్ణు నేత,మీసేవ శివకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ని కలిసిన ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 ( నిజం చెపుతాం)నారాయణపేట జిల్లాకు నూతన జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా వచ్చిన శ్రీ బోయ శ్రీనివాసులు ని, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, డీఎస్పీ ఎన్ లింగయ్య లు శనివారం ప్రధాన న్యాయమూర్తి కోర్టు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. అనంతరం జిల్లాలో నేరాల నమోదు, దర్యాప్తు, కోర్టు కేలండర్ నెంబర్, కేసు ట్రయల్స్ లోక్ అదాలత్ నిర్వహణ, కేసులలో నేరస్తులకు శిక్షల అమలు తదితర అంశాల గురించి చర్చించారు. కోర్టు అధికారులు పోలీసులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన కేసుల పరిష్కారం చూపాలని న్యాయమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప పాల్గొన్నారు.




## లక్ష్యాన్ని సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలి

**- భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి.**



నారాయణ పేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 ( నిజం చెపుతాంఅనుకున్న లక్ష్యాన్ని సాధించి పేట జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కె. రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థినిలను రాజ్ కుమార్ రెడ్డి విద్యార్థినులను శాలువా తో సన్మానించి అభినందించారు. జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ చెందిన కె.హనుమంతు అరుణ దంపతుల కుమార్తె కె. పావని 1000 మార్కులకు గాను 989 మార్కులు సాధించారు. పేట పట్టణం బాపూనగర్ నగర్ కు చెందిన బోయ మహేష్ విజయలక్ష్మి దంపతుల కుమార్తె లహరిక 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించింది. ర్యాంకు సాధించిన విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన ప్రతి విద్యార్థిని లక్ష్యాన్ని ఎంచుకొని అనుకున్న గమ్యాన్ని చేరుకుని జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, గోపాల్ గౌడ్, హనుమంతు, సంతోష్, శివరాజ్, నరేష్ గౌడ్, కృష్ణ చామకూర నగేష్,వంశి రెడ్డి, అశోక్ వెంకట్ రావు, విద్యార్థినిల తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## మంత్రాలయం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థుల రాక





నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 ( నిజం చెపుతాం)నారాయణపేట మండలంలోని కోటకొండ గ్రామంలో వెలసిన నరసాచాల శ్రీ భూ శ్రీనివాస విగ్రహ ప్రతిష్టాపన 50 సంవత్సరాల స్వర్ణోత్సవ మహోత్సవానికి మంత్రాలయం పీఠాధిపతి శ్రీ శ్రీ సుబుదేంద్ర తీర్థుల స్వామి వస్తున్నట్లు సేవా సమితి సభ్యులు సీతారామారావు, జనార్దన్ రావు తెలిపారు. నేటి నుండి (సోమవారం) మే 4 వరకు స్వర్ణోత్సవ మహోత్సవాలు జరుగుతాయని వారు తెలిపారు. వారం రోజులపాటు ప్రతినిత్యం ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు భగవత్ సప్తాహంతో పాటు సంగీత కచేరీలు, ఆధ్యాత్మిక ధార్మిక ప్రసంగాలు కొనసాగుతాయన్నారు. స్వర్ణోత్సవ మహోత్సవాలు వైభవ పే తంగ నిర్వహించేందుకు సేవా సమితి భారీ ఏర్పాట్లు చేపట్టినట్లు వారు తెలిపారు. మంత్రాలయం పీఠాధిపతి శ్రీ శ్రీ సుబుదేంద్ర తీర్థులు సువర్ణ మహోత్సవాలు ప్రారంభించి మూలరాముల సంస్థాన పూజలు నిర్వహించి భక్తులకు అనుగ్రహభాషణ చేసున్నారని తెలిపారు. ఇట్టి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని సేవాసమితి సభ్యులు కోరారు.

## అయ్యప్ప దేవాలయంలో అమావాస్య ప్రత్యేక పూజలు





నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 ( నిజం చెపుతాం)పట్టణంలోని యాద్గిర్ రోడ్ లో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం అమావాస్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు నీలమ్మ సీతారా ములు దంపతుల ఆధ్వర్యంలో దేవాలయంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారి మూల విరాట్ విగ్రహానికి శరణ ఘోషలతో మహా అభిషేకం అలంకరణతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్ని దానాలలో అన్నదానం గొప్పదని అన్నారు. అనంతరం వారు అన్నదానం చేయడం ఇతరుల ఆకాలిని తీర్చిన వారు అవుతారని సృష్టిలో అన్నదానాన్ని మించింది మరొకటి లేదని అన్నారు. ఈకార్యక్రమంలో దేవాలయ కమిటి సభ్యులు భక్తులు మహిళలు ఉపాధ్యాయూలు తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక పద్ధతుల్లో నిత్యాన్నదాన సత్రం నిర్మాణం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**
**- అన్నదాన సత్రం నిర్మాణనికి టెండర్లు పూర్తి, త్వరలోనే పనులు ప్రారంభం.**




వేములవాడ,ఏప్రిల్,28, అత్యాధునిక పద్ధతుల్లో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో నిత్య అన్నదాన సత్రం నిర్మిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.గత సంవత్సరం నవంబర్ 20 న శ్రీ రాజరాజేశ్వర దేవస్థాన అభివృద్ధి విస్తరణలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి పోన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో 35 కోట్లతో అన్నదాన సత్రం నిర్మాణం కోసం శంకుస్థాపన చేయడం జరిగింది.. రొజు రోజుకు పెరుగుతున్న రాజన్న భక్తుల సౌకర్యార్థం తిరుమల శ్రీ వెంగమాంబ అన్నదాన సత్రం తరహాలో వేములవాడ రాజన్న ఆలయంలో అన్నదాన సత్రం నిర్మాణం చేపట్టడం కోసం ఇప్పటికే టెండర్లు పూర్తయి త్వరలోనే పనులు ప్రారంభం కానున నేపథ్యంలో కొల్లూరు మూకాంబిక అమ్మవారి సన్నిధిలో నిత్య అన్నదాన సత్యాన్ని,వంటశాల, డైనింగ్ హాల్, క్యూలైన్లను పరిశీలించారు.వారి వెంట ఆలయ ఈవో వినోద్ రెడ్డి,ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి, అర్చకులు శరత్, సురేష్, శర్మ,ఏఈ రామకిషన్ రావు తదితరులు ఉన్నారు.

## ప్రపంచంలో కెల్లా గొప్ప చట్టం భూ భారతి




**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**- భూ సమస్యల శాశ్వత పరిష్కారానికై భూ భారతి**
**- ఎంపీ రామ సహాయం రఘు రామిరెడ్డి**
**- రైతులందరికీ మేలు చేసే చట్టం భూ భారతి**
**- సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**

సత్తుపల్లి, ఏప్రిల్ 28ప్రపంచంలో కెల్లా గొప్ప చట్టం భూ భారతి చట్టం అని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు, స్థానిక వేంసూరు రోడ్డు నందు రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్ నందు సోమవారం నిర్వహించిన భూ భారతి చట్టం 20025 పై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ దేశంలో 1930, 1950 సంవత్సరంలో నిర్వహించిన భూ సర్వే నే ప్రస్తుతం రాష్ట్రాలు అమలు పరుస్తున్నాయని భూ సర్వే జరిగి సుమారు వందేళ్లు పూర్తయిందని దానికి భిన్నంగా అత్యాధునిక టెక్నాలజీ తో భూ సర్వే నిర్వహించి, సరిహద్దులు నిర్ధారించి, కొలతలు ఆధారంగా గూగుల్ మ్యాప్ తో సర్వే నెంబర్ నిర్ధారించి రెవెన్యూ రికార్డులను రూపొందించటమే భూ భారతి చట్టమని ఆయన తెలిపారు. భూ భారతి చట్టం అమల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లా మోడల్ ప్రాజెక్టుగా ఎంపిక చేయటంతో సర్వేకు అత్యాధునిక సాంకేతిక టెక్నాలజీ యంత్రాలను జిల్లా కు రప్పించి భూ సమస్యల పరిష్కారానికి దిశా నిర్దేశం చేయనున్న చట్టమే భూభారతి చట్టమని, రాబోయే రోజుల్లో గ్రామ గ్రామాన గ్రామసభలు నిర్వహించి 90% భూ సమస్యలను గ్రామాలలోనే పరిష్కరించే దిశగా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో రైతు సోదరులందరూ భూ భారతి చట్టాలపై అవగాహన కల్పించుకొని వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని. భూభారతి చట్టంలో 23 చట్టాలుగా 19 రూల్స్ తో రూపొందించిన చట్టం అని ఆయన తెలిపారు. గతంలో సాదా బైన మా లో అప్లై చేసుకున్న రైతులకు భూభారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కరించు కోవటానికి దోహదపడుతుందని, ఆస్తి వివాదాలకు తావు లేకుండా కోర్టు చుట్టూ తిరగకుండా నిర్ణీత సమయంలో సమస్యల పరిష్కారం కోసం రూపొందించినదే భూభారతి చట్టమని ఆయన అన్నారు. అనంతరం రైతుల నుంచి భూ సమస్యలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే ఈ సమస్యలన్నిటికీ పరిష్కార మార్గం దొరుకుతుందని ఆయన హామీ ఇచ్చారు.భూ సమస్యల శాశ్వత పరిష్కారానికై భూభారతి..ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి..దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశ గా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఏడాది కాలం నుంచి అనేకమంది న్యాయవాదులు, జడ్జిలు, జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు ,రైతు సోదరులను సంప్రదించిన తర్వాతే భూ సమస్యల శాశ్వతంగా పరిష్కారానికి భూ భారతి చట్టం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో భూభారతి చట్టం అమల్లోకి తీసుకొచ్చారని, దీంతో తెలంగాణలో భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులందరికీ మేలు చేసే చట్టం భూభారతి చట్టం.. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్గత ప్రభుత్వం హయాంలో రూపొందించిన ధరణి చట్టం ఎవరి ఆమోదం లేకుండా దొరల అహంకారానికి రాత్రికి రాత్రే పుట్టిన చట్టం ధరణి చట్టమని దానికి భిన్నంగా రైతులందరికీ సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో రైతులందరికీ భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలని ఆ చట్టం రైతులందరికీ మేలు చేసే చట్టంగా ఉండాలని లక్ష్యంతో రూపొందించిన చట్టమే భూభారతి చట్టమని రైతు సోదరులందరూ తమ భూ సమస్యలను భూభారతి చట్టం ద్వారా అవగాహన కల్పించుకుని పరిష్కరించుకోవాలని ఆమె కోరారు.అనంతరం కల్లూరు ఆర్డీవో రాజేందర్ గౌడ్ భూభారతి చట్టంపై రైతు సోదరులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతు సోదరుల ప్రజలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి తహశీల్దార్ కే యోగేశ్వరరావు, ఆర్ ఐ జానిమియా, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి సొసైటీ చైర్మన్ చల్లగుళ్ళ నరసింహారావు, రేజర్ల సొసైటీ చైర్మన్ భీమిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, మాజీ కౌన్సిలర్ మందపాటి పద్మ జ్యోతి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- చంద్రంపేటలో భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





సిరిసిల్ల, ఏప్రిల్ 28,భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్)హాచట్టం 2025పై అవగాహన సదస్సును సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేటలో నిర్వహించగా, ముఖ్యఅతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. ముందుగా ధరణి చట్టం.. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు – భూ భారతి రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకు వచ్చిందని తెలిపారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉందని, భూముల మ్యాప్ జియో ట్యాగింగ్ తో పాస్ బుక్కులు జారీ చేస్తామని వివరించారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందని వెల్లడించారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేస్తారని, భూమి హక్కులు ఎలా సంక్రమించినా మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేస్తారని వివరించారు, పాసుపుస్తకాలలో భూమి పటం ఉంటుందని స్పష్టం చేశారు. భూ సమస్యల పరిస్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, రిజిస్ట్రేషన్ అనంతరం భూధార్ కార్డుల జారీ చేస్తుందని తెలిపారు.ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు ఉంటుందని వివరించారు. మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వం, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వర్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సరైన ప్రణాళికతో భూభారత చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందజేస్తారని వివరించారు. గ్రామ రెవిన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, ఇన్చార్జి తహసిల్దార్ విజయ్ భాస్కర్ రెడ్డి, అధికారులు సిబ్బంది, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి



సిరిసిల్ల, ఏప్రిల్ 28ప్రజావాణిలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత సమయానికి పరిష్కరించాలని సూచించారు. మొత్తం 209 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 36, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు 26, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్, హౌసింగ్ శాఖకు 13 చొప్పున, తహసిల్దార్ కోనరావుపేట, తంగళ్ళపల్లికి 11 చొప్పున, సిరిసిల్ల ఆర్డీవో కార్యాలయానికి 8, ఎస్పీ ఆఫీస్, తహసిల్దార్ ముస్తాబాద్ కు ఏడు చొప్పున, ఆయా ఇతర శాఖలు, విభాగాలకు కలిపి మొత్తం 209 దరఖాస్తులు వచ్చాయి.ఇక్కడ సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.